PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 74 | విజయవాడ, మంగళవారం 15 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 15 October 2024 | Rs

ఎదురులేని టీమిండియా

- రేపటి నుంచి న్యూజిలాండ్‌తో తొలిటెస్ట్

6

డారన్ ఏస్‌మోగ్లూ, టర్కీ-అమెరికన్ | సిమన్ జాన్సన్ అమెరికా | జేమ్స్ రాబిన్‌సన్ అమెరికా

అసమానతలపై అధ్యయనానికిగాను ముగ్గురికి ఆర్థిక నోబెల్

7

వణుకుతున్న దక్షిణ కోస్తా

• పలు జిల్లాల్లో భారీ వర్షాలు • పాఠశాలలకు సెలవులు • జలపాతాలు, ప్రాజెక్టుల వద్దకు 'నో ఎంట్రీ' • తమిళనాడులో తొమ్మిది జిల్లాలకు రెడ్ అలర్ట్

ప్రజాశక్తి - యంత్రాంగం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపాన్‌గా బలపడుతుందన్న హెచ్చరికల నేపథ్యంలో దక్షిణ కోస్తా జిల్లాలు వణుకుతున్నాయి. రానున్న రెండు రోజుల్లో అల్పపీడనం మరింతబలపడి ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా వైపుగా ప్రయనిస్తుందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో సోమవారం నాడే తమిళనాడుతోపాటు దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిశాయి. పలు చోట్ల పల్లపు ప్రాంతాలు జలమయ్యాయి. ముందు జాగ్రత్త చర్యగా పాఠశాలలకు సెలవు ప్రకటించారు. చేపల వేటను నిలిపివేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నుండి రాయలసీమతోపాటు, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, కృష్ణా, విశాఖ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది.

ఒంగోలు ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు

ఆకాశం మేఘావృతమైంది. ఈ జిల్లాల్లో పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, విద్యుత్, రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, వైద్య, గ్రామీణ నీటి సరఫరా శాఖల సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు సెలవులు రద్దు చేశారు. తీరప్రాంతంలో సముద్రపు అలలు ఎగిసిపడుతున్నాయి. పలుచోట్ల సముద్రం ముందుకొచ్చింది. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంకాలం వరకూ ఎడతెరిపి లేని వర్షం కురిసింది. ఈ జిల్లాలో బుధవారం వరకూ స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. జలపాతాల వద్ద, ప్రాజెక్టుల వద్ద 'నో ఎంట్రీ' బోర్డులను ఏర్పాటు చేసింది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. నెల్లూరు జిల్లా వ్యాపితంగా 37 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మర్రిపాడు మండలం కేతమన్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రకాశం జిల్లాలో ఒంగోలు, మద్దిపాడు, గిద్దలూరు, కోమరోలులో భారీ వర్షం కురిసింది. బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం, నిజాంపట్నం, కృష్ణా జిల్లా మచిలీపట్నం, అవనిగడ్డల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది.

పిడుగుపాటుకు ఒకరి మృతి

కాకినాడ జిల్లా కాజులూరు

మిగతా 7లో

హెచ్చరికలు ఇలా...

రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ విడుదల చేసిన హెచ్చరికల ప్రకారం

మంగళవారం

బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు కర్నూలు,నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక

బుధవారం

గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి బారీ వర్ష సూచన. కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

గురువారం

బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు భారీ వర్ష సూచన

ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చర్యలు : చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతుండటంతో ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆయన సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండటంతో పాటు పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, కాలువలు వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రెయిన్‌ఫాల్ వివరాలను కూడా రియల్ టైమ్‌లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. అతి భారీ వర్షాలు ఉండే ప్రాంతంలో ప్రజలకు ముందుగా సమాచారం ఇచ్చి అప్రమత్తం చేయాల సూచించారు. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అవసరమైన ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌టిఆర్‌ఎఫ్ టీమ్స్ సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

పారదర్శకంగా అభివృద్ధి పనులు

- సంక్రాంతికి మొదటి దశ పనులు పూర్తి
- పల్లె పండుగ
- పంచాయతీ వారోత్సవాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- కృష్ణాప్రతినిధి

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతోందని, పనులు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలో రూ. 91 లక్షల విలువైన పనులకు శంకుస్థాపన చేసి 'పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు' కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పవన్ మాట్లాడుతూ... జాతీయ ఉపాధి హామీ చట్టం... ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతోందన్నారు. ఈ చట్టంలోని మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.4500 కోట్లతో పంచాయతీల్లో రహదారులు, డ్రయిన్లు, 30 వేల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆగస్టు 23న గ్రామ సభల ద్వారానే ఈ పనులకు తీర్మానం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులపాటు ఈ పనుల శంకుస్థాపన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా పనిచేసి మొదటి దశ పనులను సంక్రాంతి పండుగ నాటికి పూర్తి చేయాలన్నారు. కాకినాడలో అటవీశాఖ అధికారి తన పేరు ఉపయోగించుకుని చేస్తున్న పనులు తమ దృష్టికి వచ్చిందన్నారు. మోడీతో మాట్లాడి కోనసీమ- మచిలీపట్నం రేపల్లే రైల్వే లైనును సాధిస్తానని చెప్పారు. ఉపాధి, అభివృద్ధి తర్వాతే వినోదానికి ప్రాధాన్యత ఉంటుందని, అభిమానులు గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా మూడు వేల కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం, 500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 25 వేల గోకులాల నిర్మాణం, పది వేల ఎకరాల్లో నీటి సంరక్షణ కందకాల తవ్వకం పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. కంకిపాడు పరిధిలో ఎన్ఆర్‌జిఎస్ కింద రూ.95.15 లక్షల అంచనా వ్యయంతో 11 అంతర్గత సీసీ రోడ్లు, రెండు మినీ గోకులాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర, పెనమలూరు, గుడివాడ, పెడన, పామర్రు ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు

- త్వరలో క్యాబినెట్ ముందుకు
- అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ : చంద్రబాబు

ఎంఎస్ఎంఇ సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రైవేటురంగంలో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించిన విధానాన్ని త్వరలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించనుంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలను క్యాబినెట్ సమావేశం ముందుకు తీసుకురావాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్, ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీ తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దాదాపు ఏడు ఎనిమిది శాఖల్లో మార్పులు, చేర్పులతో నూతన విధానాలను తీసుకురానున్నట్లు తెలిపారు. పరిశ్రమలను ఏర్పాలు చేయడానికి అంగీకారం తెలపడంతోపాటు, వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించే తేదీని ఇచ్చే మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా ముసాయిదా విధానాల్లో ప్రతిపాదించినట్లు చెప్పారు. వీటికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అనంతరం మాట్లాడిన సిఎం చంద్రబాబు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్, ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా ఐదుశాతం ఇన్సెంటివ్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రైవేటు పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, దీనికి అనుగుణంగా నివేదిక ఉండాలని తెలిపారు. వాటికి సంబంధించి ఇన్సెంటివ్ విధానం, పరిశ్రమల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలపై త్వరలో నివేదిక రూపొందించాలని ఆదేశించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీ ఉండాలని సిఎం తెలిపారు. ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేటు ఇండస్ట్రియల్ డ్రాఫ్ట్ పాలసీపై మరింత కసరత్తు జరగాలని తెలిపారు. నూతన పాలసీలతో రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చేందుకు ఆస్కారం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ఎస్క్రో ఎకౌంట్ ద్వారా ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని, ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందని వివరించారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే కాన్సెప్ట్‌తో ఎంఎస్ఎంఇ పాలసీ ఉండాలన్నారు. పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరుతో అమరావతిలో రతన్ పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడేలా టాటా ఇన్నోవేటివ్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు. ఇది స్కిల్స్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా ఉంటుందని తెలిపారు. దీనికి అనుబంధంగా రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కో సెంటర్‌కు ఒక్కో మల్టీనేషన్ కంపెనీ మెంటార్‌గా ఉండేలా ప్లాను చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగ కల్పన తమ ప్రభుత్వ విధానమని, దానికి అనుగుణంగా నూతన విధానాలు ఉండాలని సిఎం అన్నారు. సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాదు మాట్లాడుతూ ఆక్వా, పౌల్ట్రీ రంగాల్లో వచ్చిన విధంగానే ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఫలితాలు వచ్చేలా విధానాలు అమలు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు టిజి భరత్, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ జెపిసి ఛైర్మన్‌ను మార్చాలి

- ప్రతిపక్ష ఎంపీల డిమాండ్
- జెపిసి సమావేశం నుంచి వాకౌట్

జెపిసి సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్న ఎంపిలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ సవరణ బిల్లును పరిగణనలోకి తీసుకున్న సంయుక్త పార్లమెంటరీ సంఘం (జెపిసి) ఛైర్మన్ జగదాంబిక పాల్‌ను మార్చాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. జెపిసి నిబంధనలను పాటించాల్సిన ఛైర్మనే వాటిని అతిక్రమిస్తే ఇక ఆ కమిటీకి విలువేముంటుందంటూ ప్రతిపక్ష ఎంపిలు సోమవారం జెపిసి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. బిజెపి సీనియర్ ఎంపి జగదాంబికా పాల్‌ను జెపిసి ఛైర్మన్ పదవి నుంచి తప్పించాలనికోరుతూ ప్రతిపక్ష సభ్యులు లోక్‌సభ స్పీకరు ఓం బిర్లాను త్వరలో కలవనున్నారు. వివాదాస్పద కర్ణాటక భూ ఒప్పందంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను ఉద్దేశించి కర్ణాటక రాష్ట్ర మైనారిటీ కమిషన్ మాజీ ఛైర్మన్ అన్వర్ మణిపాడి చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్ష ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ భూమిని ఆక్రమించుకున్నారంటూ ఖర్గేపై మణిపాడి ఆరోపించారు. ఆయన కమిటీ ముందు 11 పేజీల ప్రెజెంటేషన్ ఇచ్చారు. సీనియర్ నేతను, కర్ణాటక ప్రభుత్వాన్ని అవమానించేలా ఛైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వడాన్ని ప్రతిపక్ష సభ్యులు ఆక్షేపించారు. మణిపాడి వ్యాఖ్యలు అసంబద్ధమూ, అనుచితమూనని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపి అరవింద్ సావంత్ విమర్శించారు. ఖర్గేపై వ్యక్తిగత ఆరోపణలకు అనుమతి ఇవ్వడం ద్వారా పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘించారని ధ్వజమెత్తారు. సమావేశం నుంచి వాకౌట్ చేసిన వారిలో కాంగ్రెస్ ఎంపిలు గౌరవ్ గొగోయ్, ఇమ్రాన్ మసూద్, డిఎంకెకు చెందిన ఎ రాజా, ఎఐఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసి, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మొహిబుల్లా, ఆప్‌కు చెందిన సంజయ్ సింగ్ తదితరులు ఉన్నారు. ప్రతిపక్ష సభ్యుల వాకౌట్ మధ్య జగదాంబిక పాల్ సమావేశాన్ని కొనసాగించారు. సోమవారం జెపిసి సమావేశంలో జమాతే ఉల్ ఉలేమా ఇ హింద్ ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

సాయిబాబాకు పౌర సమాజం నివాళి

- గాంధీ మెడికల్ కళాశాలకు భౌతికకాయం అప్పగింత
- ప్రజాస్వామ్యానికి తీరనిలోటు : సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు మురళీధరన్
- మృతిపై విచారణకు సుప్రీంకోర్టుకు లేఖ రాస్తా : నారాయణ

7

సామూహిక అత్యాచార ఘటనపై ప్రత్యేక కోర్టు

- కఠిన చర్యలతో మహిళలపై నేరాలకు అడ్డుకట్ట
- శ్రీసత్యసాయి జిల్లా ఘటనపై సిఎం సమీక్ష

2

కెనడా నుంచి భారత దౌత్యవేత్త వెనక్కి

- ఆరుగురు కెనడా దౌత్యవేత్తల బహిష్కరణ
- ఇరు దేశాల మధ్య మరింతగా దిగజారిన సంబంధాలు

న్యూఢిల్లీ : ఖలిస్తానీ తీవ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు సంబంధించిన వివాదం దౌత్యవేత్తల బహిష్కరణకు దారితీసింది. కెనడాలోని భారత్ దౌత్యవేత్తను వెనక్కి పిలిపించిన భారత్ ఢిల్లీలోని కెనడా చెందిన ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. అంతకు ముందు 'ఆసక్తి ఉన్న వ్యక్తులు' (అనుమానితులు) గా భారత హై కమిషనర్ సంజయ్ కుమార్ వర్మ, ఇతర దౌత్యవేత్తలను విచారించనున్నట్లు కెనడా చెప్పడంతో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. కెనడా ప్రభుత్వ తీరును ఖండిస్తూ భారత్ తన దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీలోని కెనడా దౌత్యవేత్త స్టీవార్ట్ వీలర్‌ను పిలిపించి తొలుత భారత్ తన స్పందన తెలియచేసింది. ఆ వెంటనే కెనడా నుంచి మన దౌత్యాధికారిని వెనక్కి రప్పిస్తున్నట్లు విదేశాంగ శాఖ ప్రకటన వెలువడింది. కెనడా ప్రభుత్వం వారికి భద్రత చేకూర్చుతుందన్న విశ్వాసం మాకు లేదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని విదేశాంగశాఖ కెనడియన్ దౌత్యవేత్తకు తెలిపింది. ఉగ్రవాదం, హింసాత్మక వాతావరణంలో ట్రూడో ప్రభుత్వ చర్యలు వారి భద్రతకు ముప్పుతెచ్చేవిగా ఉన్నాయని పేర్కొంది. ఆయన 36 సంవత్సరాల పాటు పనిచేసిన సీనియర్ దౌత్యవేత్త.జపాన్, టర్కీ, వియత్నాం, చైనాలో కూడా పనిచేశారు. అటువంటి వ్యక్తిపై ట్రూడో ప్రభుత్వం చేసిన ఆరోపణలు హాస్యాస్పదంగా వున్నాయని భారత్ పేర్కొంది. రాజకీయ ప్రయోజనాల కోసం భారత దేశాన్ని దుమ్మెత్తిపోసే వ్యూహంగా దీనిని కొట్టి పారేసింది. కెనాడలోని భారత హై కమిషనర్, ఇతర దౌత్యవేత్తలు, అధికారులపై కెనడా నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని మండిపడింది. భారత్‌పై తీవ్రవాదం, హింస, వేర్పాటువాదానికి ట్రూడో ప్రభుత్వం ఇస్తున్న మద్దతుకు ప్రతిస్పందనగా తదుపరి చర్యలు తీసుకునే హక్కును భారత్‌కు ఉందని కూడా తెలియజేసింది. భారత్‌కు సంబంధించి తీవ్రవాద, వేర్పాటువాద ఎజెండాతో ఉన్న వ్యక్తులను ట్రూడో తన కేబినెట్‌లో చేర్చుకున్నారని భారత్ విమర్శించింది. లావోస్‌లో జరిగిన ఆసియాన్ సదస్సు సందర్భంగా జస్టిన్ ట్రూడోతో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన కొద్ది రోజులకే ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత దిగజార్చే తాజా పరిణామం చోటుచేసుకుంది.

ఈ ఏడాది జూన్‌లో జరిగిన జి-7 సదస్సు సందర్భంగా నిజ్జార్ హత్య వెనక భారత్ హస్తం ఉందని ఆరోపించడంతో వివాదం మొదలైంది.కెనడాలో దాదాపు 7,70,000 మంది సిక్కులు నివసిస్తున్నారు.

బాణసంచా ప్రమాదాలకు రూ.9కే బీమా

- ఫోన్‌పే ప్రకటన

ముంబయి : దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే క్రమంలో గాయపడే వారికి బీమా కల్పించే ఉద్దేశంతో ఫోన్‌పే కొత్త తరహా బీమా పాలసీ తీసుకొచ్చింది. ప్రమాదవశాత్తూ ఎవరైనా బాణసంచా వల్ల గాయపడితే వారికి ఈ బీమా అండగా నిలుస్తుంది. రూ.9 చెల్లించడం ద్వారా రూ.25 వేల వరకు కవరేజీ లభిస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. అక్టోబరు 25 నుంచి 10 రోజులపాటు ఈ బీమా కవరేజీ లభిస్తుందని ఫోన్‌పే తెలిపింది. ఫోన్‌పే యూజర్‌తో పాటు భార్య, పిల్లలు సహా నలుగురు వ్యక్తుల వరకు సమగ్ర కవరేజీ కూడా తీసుకోవచ్చని పేర్కొంది. అక్టోబరు 25 తర్వాత కొనుగోలు చేసిన వారికి పాలసీ ఆ రోజు నుంచే కవరేజీ ప్రారంభం అవుతుంది. దీపావళిని దృష్టిలో పెట్టుకుని బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీతో కలిసి దీన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది. ఫోన్‌పేలోని ఇన్సూరెన్స్ సెక్షన్‌లోకి వెళ్లి 'ఫైర్ క్రాకర్ ఇన్సూరెన్స్' ఎంపిక చేసుకుని వివరాలిచ్చి పాలసీని కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

అభిజిత్ ఫెర్రోటెక్ మూత

- ముందస్తు సమాచారం ఇవ్వని యాజమాన్యం
- కంపెనీ గేట్ వద్ద కార్మికుల ఆందోళన

కంపెనీ గేటు వద్ద ఆందోళనకు దిగిన కార్మికులు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని అభిజిత్ ఫెర్రో టెక్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా కంపెనీని మూసేసింది. కార్మికులకు ఎటువంటి సమాచారమూ ఇవ్వకుండా సోమవారం ప్రవేశ ద్వారం వద్ద నోటీస్ అంటించింది. యధాతధంగా ఉదయం 8 గంటల నుంచి జనరల్ షిఫ్ట్‌కు వచ్చిన కార్మికులకు కంపెనీని మూసివేసినట్లు చెప్పడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ మూసేయడంతో దాదాపు వెయ్యి మంది కార్మికులు వీధినపడ్డారు. వీరిలో 70 శాతం మంది కార్మికులు ఎస్ఇజెడ్‌లో భూములు కోల్పోయినవారే ఉన్నారు. విద్యార్హతలకు తగిన ఉపాధి ఇవ్వకపోయినా, రెగ్యులర్ చేయకపోయినా, ప్రమాద ప్రదేశంలో పని చేస్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు సరఫరా చేయకపోయినా వారంతా గత్యంతరం లేని పరిస్థితిలో అక్కడే వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారు. 2012లో కంపెనీ ఉత్పత్తి ప్రారంభించినప్పటి నుంచి పనిచేస్తున్న కార్మికులు సహా తరువాత కంపెనీలో చేరిన వారిలో ఏ ఒక్కరినీ పర్మినెంట్ చేయలేదు. కంపెనీ కార్మికులుగా గుర్తించకుండా కాంట్రాక్టర్ల ద్వారా కార్మికులను సరఫరా చేయించి పని చేయించుకుంటోంది. స్కిల్డ్, అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్ కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలను కాంట్రాక్టర్లు ఇవ్వడంలేదు. ఫెర్రోటెక్ యాజమాన్యంపై వచ్చిన పలు ఫిర్యాదులపై కొద్ది రోజుల క్రితం ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ తనిఖీలు నిర్వహించి వెళ్లినట్లు తెలిసింది. వీటి నుంచి తప్పించుకొనేందుకు యాజమాన్యం కంపెనీని మూసివేసిందన్న చర్చ కార్మికుల్లో జరుగుతోంది. కంపెనీ మూసివేయడానికి యాజమాన్యం తరపున కాంట్రాక్టర్లు చెబుతున్న మాటలు నమ్మశక్యంగాలేవని కార్మికులు చెబుతున్నారు. ముడిసరుకు ధరలు విపరీతంగా పెరగడం, ఉత్పత్తికి తగిన గిరాకీ మార్కెట్లో లేకపోవడంతో కంపెనీని నిర్వహించలేక పోతున్నట్లు అబద్ధపు ప్రచారం చేయిస్తోంది. అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని సుందరం, మైతాన్ ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీలకు లేని నష్టం అభిజిత్ ఫెర్రోటెక్‌కు ఎందుకొచ్చిందన్న ప్రశ్నకు

మిగతా 2లో

విజయవాడ రైల్వే క్రూ లాబీ వద్ద లోకో పైలెట్ల ర్యాలీ

- డిఆర్ఎంకు ఎఐఎల్ఆర్ఎస్ఎ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

లోకో పైలెట్ డి.ఎబినేజర్‌ను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైల్వే యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఎఐఎల్ఆర్ఎస్ఎ డిమాండ్ చేసింది. చేయి చేయి కలుపుదాం.. మనల్ని మనం కాపాడుకుందామంటూ సోమవారం రైల్వే క్రూ లాబీ పి 6 నుంచి డిఆర్ఎం కార్యాలయం వరకు ఎఐఎల్ఆర్ఎస్ఎ ఆధ్వర్యంలో లోకో పైలెట్లు సోమవారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ కు నేతలు వినతి పత్రం అందజేశారు. డిఆర్ఎంను కలిసిన వారిలో ఎఐఎల్ఆర్ఎస్ఎ డివిజనల్ సెక్రటరీ కె.రామకృష్ణ, ఎజిఎస్ వై. నాగేంద్రబాబు, ఎస్‌సిఆర్ఎంయు బ్రాంచ్ సెక్రటరీ ఎం. క్రాంతి కుమార్, సిఐటియు నాయకులు వివిఎల్ నరసింహులు ఉన్నారు.

ప్రభుత్వం ఉచిత ఇసుక ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వం ఉచిత ఇసుక ఇవ్వాలని, తక్షణమే ఇసుక టెండర్లు రద్దు చేయాలని వైసిపి మాజీ ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఖనిజ సంపద దోపిడీకి మాస్టర్ స్కెచ్ వేశారని విమర్శించారు. దోపిడీని వ్యవస్థీకృతం చేశారని అన్నారు. ప్రజలు దసరా పండగ సందడిలో ఉంటే తెలుగు తమ్ముళ్లు ఇసుక, మద్యం టెండర్ల పండగలో ఉన్నారని అన్నారు. ఎవరూ టెండర్లలో పాల్గొనే అవకాశం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా కూటమి ప్రభుత్వం ఇసుక రీచ్‌ల టెండర్లు ప్రక్రియ నిర్వహిస్తూ దోపిడీకి తెరలేపిందని అన్నారు. టన్ను ఇసుక తవ్వడానికి బేస్ ధర రూ.90 నుండి రూ.120గా నిర్ణయించి టన్ను రూ.50 నుండి రూ.60కే తవ్వుతామని టెండర్లు దాఖలు చేయడం వెనుక మర్మమేమిటని ప్రశ్నించారు. తూర్పుగోదావరిలో 17 రీచ్‌లకు 48 గంటల్లోనే టెండర్లు స్వీకరించడం ఆమోదించడం వంటివి జరిగిపోయాయని అన్నారు. ఇసుకను వందశాతం ఉచితంగా ఇవ్వాల్సిందేనని, ఇసుక విధానాన్ని తక్షణమే ప్రకటించాలని, ఇసుక టెండర్లను రద్దు చేయాలని, తక్షణమే ఇసుక విధానాన్ని ప్రకటించాలని కోరారు.

జనవరిలోపు 30 వేల అభివృద్ధి పనులు

- వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్ ఛైర్మన్ సుజాత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ పంచాయతీల్లో రూ.4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులను జనవరిలోపు పూర్తిచేస్తామని మాజీ మంత్రి, ఎపి వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్ ఛైర్మన్ పీతల సుజాత వెల్లడించారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. దాదాపు రూ.13 వేలకోట్ల పంచాయతీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. సర్పంచ్, వార్డు సభ్యులను అవమానించి గ్రామాల్లో అభివృద్ధి చేయనివ్వలేదన్నారు. 45,180 ఉపాధి హామీ జాబ్ కార్డులను తొలగించి, రూ.2 వేలకోట్ల బకాయిలు పెట్టిందని చెప్పారు. 2014-19 హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించినట్లు తెలిపారు. జగన్ పాలనలో జల్‌జీవన్ మిషన్‌లో రూ.100 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.

సామూహిక అత్యాచార ఘటనపై ప్రత్యేక కోర్టు

- కఠిన చర్యలతో మహిళలపై నేరాలకు అడ్డుకట్ట
- శ్రీసత్యసాయి జిల్లా ఘటనపై సిఎం సమీక్ష



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళలపై నేరాలు చేసే వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు పోలీస్ అధికారులను ఆదేశించారు. నిందితులకు వేగంగా శిక్ష పడేలా దర్యాప్తు సాగాలని, మహిళలపై నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదనే భయం నేరగాళ్లలో రావాలని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచార ఘటనకు సంబంధించి డిజిపి, ఇతర ఉన్నతాధికారులతో సిఎం సోమవారం సమీక్ష చేశారు. ఈ ఘటనలో నిందితులకు తక్షణం శిక్ష పడేలా చేయాల్సిన అవసరం ఉందన్న సిఎం, హైకోర్టుకు విజ్ఞప్తి చేసి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేద్దామని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో గతంలో జరిగిన సామూహిక అత్యాచారం, హత్య ఘటనపైనా ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ జరిపి నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చేయాలని సిఎం పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ఘటనలో నిందితులు దొంగతనాలకు పాల్పడుతుండటంతో పాటు అత్యాచారాలకు పాల్పడతారన్న అంశం విచారణలో తేలిందన్నారు. నేరగాళ్లను గుర్తించడానికి, కఠినంగా శిక్షలు వేయడానికి టెక్నాలజీ ద్వారా సాక్ష్యాలను సేకరించాలని సిఎం అధికారులను ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సిసి కెమెరాలు సహా అందుబాటులో ఉన్న అన్ని సాంకేతిక అంశాలను వాడుకోవాలని సూచించారు. నేరస్తులను వెంటనే గుర్తించే వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ఉన్న సిసి టివి కెమెరాలను పూర్తిగా అందుబాటులోకి తేవడంతోపాటు కొత్త వాటిని ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను సిఎం ఆదేశించారు. నేరాలను అరికట్టేందుకు ప్రజల సహకారం కూడా తీసుకోవాలని, ఎక్కడైనా లైంగిక వేధింపులు, ఘర్షణలు, వివాదాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఆ సమాచారాన్ని, వాటికి తగ్గ ఆధారాలను పోలీసులతో పంచుకోవాలని సిఎం కోరారు. ప్రజల సహకారంతో మరింత సమర్థవంతంగా నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చునన్నారు. సమాచారం పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనే నమ్మకాన్ని పోలీసుశాఖ కల్పించాలన్నారు. ప్రజల ప్రాణాలు, మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రతి వ్యక్తికి, ప్రతి మహిళ స్వేచ్ఛగా తిరిగేలా రాష్ట్రంలో శాంతి భద్రతలు కల్పించేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని సిఎం చంద్రబాబు అన్నారు.

మరింత మెరుగ్గా ఐటీ, డ్రోన్ పాలసీ

ఐటి పాలసీ, డ్రోన్ పాలసీలను మరింత మెరుగుపరచాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ పాలసీలపై సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన పాలసీపై అధికారులు సిఎంకు వివరించారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాలసీలు, ఆయా రంగాల్లో ఉన్న నిపుణులతో చర్చించి కొత్త పాలసీలు రూపొందించినట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్స్ పాలసీపై సంతృప్తి వ్యక్తం చేసిన సిఎం వచ్చే మంత్రివర్గ సమావేశంలో దీనిని తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ నెల 22, 23 తేదీల్లో తలపెట్టిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌పై అధికారులు సిఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమ్మిట్‌కు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులతో పాటు 400 మంది ప్రతినిధులు హాజరవుతారని వివరించారు.

త్వరలో బోట్ మెన్ అసోసియేషన్ల నుంచి ఇసుక

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇసుక కొరతను పరిష్కరించేందుకు త్వరలో బోట్ మెన్ అసోసియేషన్ల ద్వారా ఇసుకను అందుబాటులోకి తీసుకొస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కానూరులోని ఎపిఎండిసి కార్యాలయంలో ఇసుక సరఫరాపై అధికారులతో సోమవారం సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అన్ని రీచ్‌లనూ ప్రారంభించడానికి కేసులు అడ్డంకిగా మారాయన్నారు. గత పాలకులు చేసిన దుర్మార్గపు చర్యలు కారణంగా ఇప్పుడు ఇసుక కోసం అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం ఇసుక కొరతకు జగనే కారణమన్నారు. ప్రతిమ, జెసి, కెసి అనే సంస్థలను తీసుకొచ్చి ఇసుక మొత్తం జేబుల్లో నింపుకున్నారని చెప్పారు.

ఈ సంస్థలు రూ.వెయ్యి కోట్లకుపైగా బకాయిలు ఉన్నా క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చారన్నారు. అధికారంలో ఉన్న సమయంలో ఏ రోజూ ఎక్కడ ఎంత ఇసుక అందుబాటులో ఉందో వెల్లడించని జగన్ ట్విట్టర్ వేదికగా చేస్తున్న విమర్శలకు అర్థం లేదన్నారు. ఈ నెల 16 నుంచి 48 రీచ్‌లలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఇసుక సరఫరాలో ఎక్కడైనా అక్రమాలు చోటుచేసుకుంటే టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయొచ్చన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

- బహుమతులు అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 7, 10వ తరగతుల విద్యార్థులకు ప్రతిభా పరీక్షను ఎడ్యుకేషనల్ ఎపిఫని సంస్థ నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు విజయరామరాజు సోమవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో రూ.9 లక్షల నగదు బహుమతులను సంస్థ అందించనుంది. పరీక్ష రెండు దశల్లో జరగనుందని సంస్థ అధ్యక్షులు తవనం వెంకటరావు వెల్లడించారు. డిసెంబరు 29న ప్రిలిమ్స్, జనవరి ఒకటిన మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పదో తరగతిలో ప్రథమ స్థానం పొందిన వారికి రూ.30 వేలు, ద్వితీయ స్థానానికి రూ.25 వేలు, తృతీయ స్థానానికి రూ.20 వేలు అందిస్తామని చెప్పారు. 7వ తరగతి విద్యార్థులకు ప్రథమ స్థానానికి రూ.20 వేలు, ద్వితీయ స్థానం రూ.15 వేలు, తృతీయస్థానం రూ.10 వేలు చొప్పున ఇస్తామని వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా బహుమతులు ఉంటాయని వివరించారు. మరిన్ని వివరాల కోసం 9573139996, 9666747996, 6303293502 నెంబర్లను, www.educationalepiphany.org వెబ్‌సైట్‌ను సందర్శించాలని వెల్లడించారు.

ప్రైవేటు భాగస్వామ్యంతోనే ఉద్యోగాలు

- పరిశ్రమలకు అనువైన వాతావరణం
- మంత్రి నారా లోకేష్



సమ్మిట్‌లో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో ప్రైవేటు భాగస్వామ్యంతోనే ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం నాడిక్కడ తాజ్‌మహల్ హోటల్‌లో ఫోరమ్ ఛైర్మన్, జెసి-2 వెంచర్స్ వ్యవస్థాపకుడు జాన్ ఛాంబర్స్ అధ్యక్షత జరిగిన యుఎస్ ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం లీడర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఫైర్ సైడ్ సంభాషణలో ఆపిల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విరాట్ భాటియా అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలిచ్చారు. పరిశ్రమల స్థాపనకు దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో అనువైన వాతావరణాన్ని కల్పించి, ప్రోత్సాహకాలు అందజేస్తామని అన్నారు. 'వేగవంతంగా పరిశ్రమలకు అనుమతులు ఇచ్చేందుకు ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఇడిబి)ను పునరుద్ధరించాం. ప్రైవేటు సెక్టారు ప్రముఖులతో సలహా మండలి ఏర్పాటుచేశాం. సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్టు ద్వారా అనుమతులిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నాం.

రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులు, అనుమతులకు సంబంధించి ప్రత్యేకమైన వాట్సాప్ గ్రూప్‌తో ప్రతివారం పెట్టుబడిదారులకు అప్‌డేట్ చేస్తున్నాం. దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇందులో భాగంగా తొలి విడతలో మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా హౌస్ హోల్డ్ డాటా, ఎడ్యుకేషన్ డేటా క్షేత్రస్థాయిల్లో సేకరిస్తున్నాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సాధించాలన్న మా లక్ష్యానికి స్కిల్ సెన్సస్ దోహదపడుతుంది. ప్రధాని మోడీ వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. సంపద సృష్టించడంతో పేదరికంలో మగ్గుతున్న వర్గాలను పైకి తేవడం మా లక్ష్యం' అని అన్నారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఎపి

'ఎపిలో వేగవంతమైన పారిశ్రామికాభివృద్ధికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతున్నాం. విశాఖ నగరాన్ని ఐటి, కెమికల్, ఫార్మా, మెడికల్ డివైస్ కేంద్రంగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన ఎకోసిస్టమ్ కల్పిస్తున్నాం. అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఎపిలో అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నాం. ప్రాంతాల వారీ అభివృద్ధికి ఫోకస్ పాయింట్లను నిర్దేశించాం. రెన్యువబుల్ ఎనర్జీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, మెడికల్ డివైజ్, పెట్రో కెమికల్, ఫార్మా రంగాలకు పెద్దపీట వేస్తాం. 2029 నాటికి 72 గిగావాట్స్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం' అని వివరించారు.

ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

'ట్రిలియన్ డాలర్ల స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి) సాధించిన మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ అవతరించాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, రాష్ట్రాన్ని ప్రగతి శీల సంస్థగా మార్చేందుకు వచ్చే ఐదేళ్లలో పది కీలకమైన రంగాలను ప్రభుత్వం గుర్తించింది. పట్టణ, గ్రామీణ అవసరాలను పరిష్కరిస్తూ వివిధ రంగాల్లో సమగ్ర పురోగతి సాధించ డానికి కృషి చేస్తున్నాం. అమరావతి అభివృద్ధి, నదుల అనుసంధానం, మెరుగైన నీటి నిర్వహణ, ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలపై దృష్టి సారించాం.

ఉద్యోగ సృష్టి లక్ష్యంగా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నాం. ఇందులో ప్రైవేటు రంగం నుంచే ఎక్కువ భాగస్వామ్యం ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అమరావతిని వరల్డ్ క్లాస్ ఎఐ రాజధానిగా తీర్చిదిద్దబోతున్నాం. ఫేజ్-1లో 100 రకాల ప్రభుత్వ సేవలను ఫోన్ ద్వారా అందించబోతున్నాం. అమరావతిని గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం' అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ముగిసిన మద్యం షాపుల లాటరీ ప్రక్రియ

- రూ.6,384 కోట్ల ఆదాయం అంచనా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మద్యం నూతన పాలసీలో భాగంగా షాపుల కేటాయింపునకు ఎక్సైజ్‌శాఖ సోమవారం నిర్వహించిన లాటరీ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 3,396 షాపులకు లాటరీలో నిర్వాహకులను ఆయా జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యాన ఎంపిక సాయంత్రం ఐదు గంటలకు పూర్తి చేశారు. జిల్లాల వారీ ఎంపిక చేసిన కేంద్రాల్లో లాటరీ ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైంది. 7 గంటలకే దరఖాస్తుదారులను లాటరీ ప్రదేశానికి అనుమతించి పూర్తిగా వారి సమక్షంలోనే ఈ ప్రక్రియ కొనసాగించారు. ఉదయం 10:30 గంటల సమయానికే దాదాపు 30 శాతం షాపులకు లాటరీ పూర్తి చేసి నిర్వాహకులను ఎంపిక చేశారు. ఒక్కో షాపునకు లాటరీ తీయడం ద్వారా నిర్వాహకులను ఎంపిక చేశారు. మద్యం షాపుల కోసం పురుషులతోపాటు మహిళలు దరఖాస్తులు దాఖలు చేయడంతో లాటరీలో 10.2 శాతం షాపులు వీరికి దక్కాయి. అత్యధికంగా విశాఖపట్నంలో 31 షాపులు, అత్యల్పంగా బాపట్ల జిల్లాలో ఒక షాపు మహిళలకు దక్కగా, మిగిలిన జిల్లాల్లో కూడా మహిళలు షాపులు దక్కించుకున్న వారిలో ఉన్నారు. ఇతర రాష్ట్రాల వారికీ లాటరీలో లక్కు దక్కింది. మచిలీపట్నంలో 1వ షాప్ కర్ణాటకకు చెందిన మహేష్ బాతేకు, 2వ షాపు ఉత్తరప్రదేశ్‌కు చెందిన లోకేష్‌చంద్ చేజిక్కించుకున్నారు. ఒకవ్యక్తి ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకునేందుకు నోటిఫికేషన్‌లో అనుమతినిచ్చారు. దీంతో వ్యక్తిగతంగా కొందరు, సిండికేట్‌గా మరికొందరు అధిక సంఖ్యలో షాపులకు దరఖాస్తులు చేశారు. విజయవాడలోని ఒక సిండికేట్ ఐదు షాపులు దక్కించుకుంది. అనంతపురం జిల్లాలో బిజెపి నాయకులు ఎస్.శ్రీనివాసులు ఒక్కరే ఏకంగా 5 షాపులను దక్కించుకున్నారు. లాటరీలో షాపులు దక్కినవారు సంబరాలు చేసుకుంటుంటే, దక్కనివారు నిరుత్సాహంతో ఉన్నారు. ఎంపికైన వారు లైసెన్స్ ఫీజులో 10 శాతం మొత్తం మొదటి విడతగా చెల్లిస్తున్నారు. మంగళవారం వీరికి దుకాణాలను అధికారులు అప్పగించనున్నారు. బుధవారం నుంచి కొత్త యాజమాన్యాల ఆధ్వర్యాన మద్యం విక్రయాలు జరగనున్నాయి. దరఖాస్తులు, లైసెన్స్ ఫీజుల రూపంలో 2015-17లో రూ.2,772 కోట్లు, 2017-19లో రూ.1,422 కోట్లు, ఆదాయం లభించగా, ఈసారి రూ.6,384 కోట్లు వరకూ ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు.

పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు : మంత్రి కొల్లు

నూతన పాలసీలో భాగంగా మద్యం షాపుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా కేటాయించినట్లు ఆ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కానూరులోని ఎపిఎండిసి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 3,396 షాపులకు 89,882 దరఖాస్తులు అందాయని, డిపాజిట్ రూపంలో రూ.1,797 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి లభించిందన్నారు. ఈ ప్రక్రియలో ఎటువంటి రాజకీయ ఒత్తిడి లేకుండా నిర్వహించామన్నారు. ఒక్కోషాపునకు సగటున 18 దరఖాస్తులు అందాయన్నారు. మద్యం షాపులు గుడి, బడికి చుట్టుపక్కల 100 మీటర్ల లోపు ఏర్పాటు చేయకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఎంఆర్‌పి ఉల్లంఘనలు, బెల్టు షాపులు, కల్తీ మద్యం అమ్మకం వంటి అంశాలపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. గత ప్రభుత్వ నాయకులు షాపులన్నీ హస్తగతం చేసుకుని మద్యం తయారీ నుంచి అమ్మకం వరకూ అన్ని వ్యవస్థలనూ గుప్పెట్లో పెట్టుకుని మాఫియాను నడిపారని విమర్శించారు.

మద్యం లాటరీలో కిడ్నాప్ కలకలం

- పోలీసు స్టేషన్ వద్ద బాధితుల ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

మద్యం లాటరీ విషయంలో శ్రీ సత్యసాయి జిల్లాలో కిడ్నాప్ కలకలం రేగింది. జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాలకు పుట్టపర్తి సాయి ఆరామం అతిథి గృహంలో లాటరీని న్విహించారు. హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం ఎగ్గిలి కొత్తపల్లి గ్రామానికి చెందిన రంగనాథ్ అనే వ్యక్తికి లేపాక్షి మండలానికి సంబంధించిన షాప్ నెంబర్ 57లాటరీలో వచ్చింది. దీంతో లేపాక్షి టిడిపి నాయకులు ఆయన్ను కిడ్నాప్ చేశారు. ఆయన భార్య అశ్విని, తన బంధువులతో కలసి స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు చుట్టూ తిరిగినా న్యాయం దక్కకపోవడంతో సాయి ఆరామం గేటు వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. టెండర్ వదిలేయాలని కిడ్నాపర్లు బెదిరిస్తున్నారని రంగనాథ్ తండ్రి ఓబులేష్ తెలిపారు.

బాధితుల ఆత్మహత్యాయత్నం

కిడ్నాప్‌కు గురైన వ్యక్తిని వెంటనే తీసుకురావాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు సోమవారం రాత్రి పుట్టపర్తి పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నాకు దిగారు. ఇదే సమయంలో రంగనాథ్ తండ్రి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. పోలీసులు స్పందించి అతన్ని నివారించారు. హిందూపురం పోలీసుల వద్ద రంగనాథ్ క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందింది.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిలిపివేయాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాలల్లో ఈ నెల 16,17 తేదీల్లో నిర్వహించాల్సిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను నిలిపివేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు సమగ్రశిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావుకు సోమవారం లేఖ రాశారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో వర్షాలు, వరదలు వల్ల పనిదినాలు 10 నుంచి 15 రోజులు పాఠశాలలు నష్టపోయాయని తెలిపారు. పాఠశాల కేలండర్ అనుసరించి సిలబస్ పూర్తికావడం లేదని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు శిక్షణ తరగతుల యాప్‌లతో బోధనకు ఆటంకం కలుగుతుందని వివరించారు. దీనివల్ల అకడమిక్ బోధనకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 21 నుంచి ఎస్‌ఎ-2 పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

పరీక్షల నిర్వహణ మార్చాలి

ప్రస్తుత విద్యాసంవత్సరంలో పాఠశాల విద్య పరీక్షల నిర్వహణలో మార్పులు చేయాలని ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ బి ప్రతాప్ రెడ్డికి ఐ వెంకటేశ్వరరావు మరో లేఖ రాశారు. కేలండర్ ప్రకారం జూన్-సెప్టెంబర్‌లో 85 రోజుల పనిదినాలు చూపించారని తెలిపారు. వర్షాలు, వరదలు, తుఫానులు కారణంగా పనిదినాలు నష్టపోయారని వివరించారు. మరోవైపు కాంప్లెక్సు సమావేశాలు, శిక్షణా తరగతులు, యాప్‌ల మేనేజ్‌మెంట్‌తో అకడమిక్ పనిగంటలు నష్టపోతువడంతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. కొన్ని సబ్జెక్టు పుస్తకాలు జులైలో సరఫరా చేశారని పేర్కొన్నారు. ఎస్-2 పరీక్షలలో ఆగస్టు సిలబస్ తీసుకొని రోజుకు 2 పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సిబిఎ పరీక్ష పేరు మార్చాలని కోరారు. సెల్ఫ్ అసెస్‌మెంట్ మోడల్ పేపరును యూనిట్ టెస్ట్ మాదిరిగా డిసిఇబి ద్వారా నిర్వహించాలని తెలిపారు. ఈ విషయాలను పరిశీలించి సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

16న నూతన కల్లు పాలసీ ప్రకటించాలి

- ఎపి కల్లు గీత కార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నూతన కల్లు పాలసీని ఈ నెల ఒకటో తేదీన ప్రకటించాల్సి ఉండగా, టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఆ ఊసే ఎత్తకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఎపి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాకా రామచంద్రరావు, జుత్తిగ నరసింహమూర్తి అన్నారు. ఈ నెల 16న జరిగే మంత్రివర్గ సమావేశంలో నూతన పాలసీని ప్రకటించాలని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో గీత కార్మికుల ఓట్ల కోసం అడగని వాగ్దానాలు చేసి కార్మికులకు ఆశలు కల్పించి, ఇప్పుడు గందరగోళం సృష్టించడాన్ని తప్పుబట్టారు. గతంలో ఈ ప్రభుత్వం తాటి చెట్లపై పన్నును రద్దు చేసి కార్మికులకు చెట్లపై హక్కు లేకుండా అన్యాయం చేశారన్నారు. ప్రమాదవశాత్తూ తాటిచెట్లపై నుంచి పడి మరణించిన, వికలాంగులైన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించకుండా గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాటిచెట్టుకు రూ.10 పన్ను కట్టించుకోవడం, కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించే అంశాలతో నూతన పాలసీని ప్రకటించాలన్నారు. మద్యం ఆదాయం కోసం కల్లు గీత వృత్తిని పరోక్షంగా నష్టపరిచే ఆలోచన మంచిది కాదన్నారు. ప్రకృతి అందించే సహజ సిద్ధమైన తాటికల్లుపై ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలన్నారు. శీతల పానీయంగా అభివృద్ధి చేయాలని, నీరా, తాటి ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని పేర్కొన్నారు. తాటిచెట్ల నుంచి 200 రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల్లో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో కల్లుగీత కార్మికుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు.

భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

ఐఎల్‌టిడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరావు మృతి

- ముగిసిన అంత్యక్రియలు
- కార్మిక ఉద్యమానికి తీరని లోటు : సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - అనపర్తి(తూర్పు గోదావరి)

ఐఎల్‌టిడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసంశెట్టి వెంకటరావు (72) ఆదివారం రాత్రి మృతిచెందారు. గత కొంతకాలంగా శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్న ఆయన రాజమండ్రిలో ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. సోమవారం ఆయన అంత్యక్రియలు తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో ముగిశాయి. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భౌతికకాయాన్ని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, ధనలక్ష్మి సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు టి.అరుణ్, కాకినాడ జిల్లా సిఐటియు అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం మాట్లాడారు.

ఐఎల్‌టిడి కార్మిక ఉద్యమానికి వాసంశెట్టి వెంకట్రావు మరణం తీరని లోటన్నారు. సాధారణ ఐఎల్‌టిడి కార్మికునిగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన అప్పటి సిఐటియు రాష్ట్ర నాయకులు బాలాజీదాస్ ద్వారా ఉద్యమానికి ఆకర్షితులయ్యారన్నారు. అప్పటి నుంచి మరణించే వరకూ సిఐటియులో కొనసాగారన్నారు. కార్మికునిగా, ఫెడరేషన్ సభ్యునిగా, రాష్ట్ర అధ్యక్షులుగా, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులుగా వివిధ బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, తూర్పుగోదావరి జిల్లా సిఐటియు సీనియర్ నాయకులు ఎస్-ఎస్.మూర్తి, రామచంద్రరావు, ఐఎల్‌టిడి అనపర్తి యూనిట్ నాయకులు, కార్మికులు హాజరయ్యారు.

లిక్కర్ మాఫియా, సిండికేట్ల అడ్డాగా రాష్ట్రం

- జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు అడ్డాగా రాష్ట్రం మారిపోయిందని మాజీ సిఎం, వైపిపి అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అవినీతి చేయడం కోసమే ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసేసి వాటిని ప్రైవేటు వారికి, టిడిపి వారికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. షాపులుపొందిన వారిలో ఎక్కువమంది తెలుగుదేశం నాయకులేనని తెలిపారు. రానున్న ఐదేళ్లలో ధరలు పెంచి, అనుమతిచ్చిన డిస్టిలరీల ద్వారా అమ్మకాలు భారీస్థాయిలో పెంచి వేలకోట్ల రూపాయల అక్రమ రాబడికి ద్వారాలు తెరిచారని తెలిపారు. లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు బెదిరింపులకు దిగారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.. కొత్త పాలసీలో ప్రభుత్వానికి ఆదాయం రాకుండా గండికొట్టారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 20 డిస్టిలరీల్లో 14 చంద్రబాబు హయాంలో వచ్చినవేనని తెలిపారు. ధరలపై నియంత్రణ ఎత్తేసి మాఫియాకు షాపులు అప్పగించారని పేర్కొన్నారు. ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం అమ్మితే నియంత్రణ ఉంటుందని, ప్రస్తుత పాలసీలో నియంత్రణ అనేది లేకుండా పోతుందని తెలిపారు. లిక్కర్ షాపుల్లో పనిచేస్తున్న 15 వేలమంది రోడ్డున పడ్డారని, వారి గురించి పట్టించుకోవడం లేదని తెలిపారు. లిక్కర్ పాలసీ ప్రమాదకరమని, ప్రజల భవిష్యత్‌కు ప్రమాదమని తెలిపారు. మహిళల ఉసురు తగులుతుందని పేర్కొన్నారు. వీటిని సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో ప్రజల తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

13 రాష్ట్ర రహదారులకు రూ.400 కోట్లు మంజూరు

- నితిన్ గడ్కరీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలోని 13 రాష్ట్ర రహదారులకు రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన సోమవారం ట్విట్టర్ (ఎక్స్)లో పేర్కొన్నారు. ఎపికి సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సిఆర్ఐఎఫ్) పథకం కింద మొత్తం 200.06 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 13 రాష్ట్ర రహదారుల అభివృద్ధికి రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అదనంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సేతు బంధన్ పథకంలో భాగంగా, గుంటూరు జిల్లాలోని గుంటూరు-నల్లపాడు రైల్వే సెక్షన్‌లో నాలుగో లైన్ శంకర్ విలాస్ రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఒబి) నిర్మాణానికి రూ.98 కోట్లను ఆమోదించామని తెలిపారు.

అభిజిత్ ఫెర్రోటెక్ మూత

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్యం దగ్గర సమాధానంలేదు. కంపెనీ మూతతో రోడ్డున పడి ఆందోళన చెందుతున్న కార్మికులకు సమాచారం చెప్పేందుకు యాజమాన్య ప్రతినిధులు కూడా అందుబాటులో లేరు. ప్రభుత్వం నుంచి రాయితీలు పొందేందుకు చేసిన ఉద్దేశపూర్వక కుట్రలో భాగంగానే కంపెనీని మూసేసి కార్మికులను రోడ్డున పడేశారన్న చర్చ సర్వత్రా నడుస్తోంది. కంపెనీ తెరిచి, పని కల్పించాలని గేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం ఆందోళన నిర్వహించారు.

కంపెనీని తెరిపించి పని కల్పించాలి

- ఆర్.రాము, సిఐటియు అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు

కంపెనీలో ఉపాధి పొందుతున్న వారిలో సెజ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయి. ఉద్యోగ భద్రత, రక్షణ లేకపోయినా, చట్ట ప్రకారం వేతనాలు చెల్లించకపోయినా కార్మికులు పని చేస్తున్నారు. సమాచారం లేకుండా కంపెనీ మూసేసి వెయ్యి మంది కార్మికులను వీధిన పడేసిన యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జోక్యం చేసుకొని కంపెనీని తెరిపించాలి. కార్మికులకు పని కల్పించాలి. అంతవరకు పూర్తి స్థాయిలో వేతనాలను కార్మికులకు చెల్లించాలి.

వరద బాధిత రైతులకు రుణ మాఫీ చేయాలి

- వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరద బాధిత రైతులకు రుణాలు రద్దు చేయాలని ఎపి రైతుసంఘాల సమన్వయ సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం రైతు సంఘాల నేతల సమావేశం జరిగింది. అనంతరం వడ్డే మీడియాతో మాట్లాడుతూ కంద, పసుపు రైతులకు ఎకరానికి అదనంగా రూ.86వేలు, పసుపు పంటకు రూ.46వేలు చొప్పున అదనంగా చెల్లించాలని కోరారు. వాస్తవ పంట సాగుదారులను గుర్తించి వారికి మాత్రమే పరిహారం చెల్లించాలన్నారు. భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. లంక భూములు, ఇతర భూముల్లో పేరుకు పోయిన ఇసుక, బురద, మట్టిని ప్రభుత్వ వ్యయంతో తొలగించాలన్నారు. తిరిగి పంటలు వేసుకోవడానికి విత్తనాలు, ఎరువులు, రుణసదుపాయం కల్పించాలన్నారు. రైతు సంఘం నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ నవంబరు 26న ఎస్‌కెఎం పిలుపును విజయవంతం చేసేందుకు ఈనెల 29న ఎపిరైతు సంఘాల సమన్వయ సమితిలోని నాయకత్వానికి వ్యవసాయరంగం, రైతులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం జిల్లా స్థాయిల్లో కూడా నిర్వహిస్తామన్నారు. ఎపిరైతు సంఘాల సమన్వయ సమితిని బలోపేతం చేసి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడమే తమ లక్ష్యమన్నారు. నవంబరు 26న దేశ వ్యాప్తంగా ఎస్‌కెఎం పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 29న రాష్ట్ర వర్క్‌షాప్‌కు వ్యవసాయరంగ అనుబంధసంఘాలన్నింటినీ ఆహ్వానిస్తున్నామన్నారు. ఎపిరైతు సంఘం అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూమి కోల్పోయిన రైతులందరికీ నష్టపరిహారం, ఉపాధి కల్పించాలన్నారు. అనంతపురం జిల్లాలో లేపాక్షి నాలెడ్జ్ పార్క్ కోసం కడపలో బ్రాహ్మణీ స్టీల్స్, ఎయిర్‌పోర్టు కోసం రైతుల నుంచి బలవంతంగా ప్రభుత్వం భూములు తీసుకున్న బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘ నాయకులు పి. జమలయ్య మాట్లాడుతూ ఈ ఏడాది వరద బాధితుల్లో వాస్తవపంట సాగుదారులైన కౌలు రైతులకు నష్టపరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర సంఘాల నాయకులు డి.హరినాథ్, ఎం. వెంకటరెడ్డి, ఎం.హరిబాబు, యు. వీరబాబు, చల్లపల్లి విజయ, మరీదు ప్రసాద్‌బాబు, కోగంటి ప్రసాద్, కోటయ్య, కాసాని గణేష్‌బాబు, జివి రంగారెడ్డి, మాదు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జడ్‌పి చైర్‌పర్సన్ అనుమతితోనే బదిలీలు

- హైకోర్టుకు తెలిపిన నెల్లూరు జడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి-అమరావతి

జిల్లా పరిషత్ (జడ్‌పి) పరిధిలోని సిబ్బంది, ఉద్యోగుల బదిలీలు చేసే ముందు తనను సంప్రదించకుండానే జడ్‌పి సిఇఒ బదిలీ చేశారంటూ నెల్లూరు జడ్‌పి ఛైర్మన్ ఆనం అరుణమ్మ హైకోర్టులో వేసిన వ్యాజ్యంపై విచారణ ఈ నెల 19కి వాయిదా పడింది. ఛైర్‌పర్సన్ అనుమతితోనే బదిలీలు జరిగాయని, బదిలీల ఫైల్స్‌పై ఆమె సంతకం కూడా చేశారని హైకోర్టుకు సిఇఒ సోమవారం నివేదించారు. ఈ వివరాలు తమకు అందలేదని ఛైర్‌పర్సన్ తరపున న్యాయవాది పేర్కొన్నారు. హైకోర్టుకు సిఇఒ నివేదించిన వివరాలను పిటిషనర్‌కు అందజేయాలని జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

పెట్రోల్ అక్రమ విక్రయాల కట్టడి బాధ్యత రాష్ట్రాలదే

- హైకోర్టుకు నివేదించిన బిపిసిఎల్

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వాల సరిహద్దుల వెంబడి జరిగే పెట్రోలియం ఉత్పత్తుల అక్రమ విక్రయాలపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చర్యలు తీసుకోవాలని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) హైకోర్టుకు నివేదించింది. పెట్రోలియం కంపెనీలకు తమ డీలర్లపై చర్యలు తీసుకునే అధికారం మాత్రమే ఉంటుందని చెప్పింది. కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరిలోని యానాంలో విక్రయించాల్సిన పెట్రోలియం ఉత్పత్తులను రాష్ట్రంలో విక్రయాలు చేయడంపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలంటూ రాజమహేంద్రవరానికి చెందిన ఎ భీమ నాగ రమేష్ 2023లో వేసిన పిల్‌పై గత ఆదేశాల మేరకు బిపిసిఎల్, విశాఖపట్నం ప్రాంత మేనేజర్ (రీటైల్) దినేష్ గాడ్గల్ రీజాయిండర్ పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న డీలర్లను రక్షిస్తున్నామన్న పిటిషనరు ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. యానం పెట్రోలియం ఉత్పత్తులు రాష్ట్రానికి మళ్లింపు జరగలేదన్నారు.

ద్రవ్యోల్బణం కోరలు

- 36 శాతం ఎగిసిన కూరగాయలు

న్యూఢిల్లీ : దేశంలో ద్రవ్యోల్బణం మళ్లీ కోరలు చాస్తోంది. ఈ ఏడాదిలో ఎప్పుడూ లేని విధంగా సెప్టెంబర్‌లో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) అత్యధికంగా 5.49 శాతానికి ఎగిసిందని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీసు (ఎన్‌ఎస్‌ఒ) వెల్లడించింది. ఆగస్టులో 3.65 శాతంగా నమోదయ్యింది. ఇంతక్రితం చివరి సారిగా 2023 డిసెంబర్‌లో అత్యధికంగా 5.69 శాతంగా చోటు చేసుకుంది. ముఖ్యంగా అహారోత్పత్తులు ధరలు తీవ్ర ఆందోళనకర స్థాయిలో పెరిగాయి. గడిచిన సెప్టెంబర్‌లో అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం సూచీ ఏకంగా 9.2 శాతానికి ఎగిసింది. ఇది ఆగస్టులో 5.66 శాతంగా ఉంది. ముఖ్యంగా పళ్ల ధరలు 7.65 శాతం, కూరగాయలు 35.99 శాతం, తృణధాన్యాలు 6.84 శాతం, గ్రుడ్లు 6.31 శాతం, మాంసం, చేపలు 2.66 శాతం చొప్పున పెరిగాయి. దేశంలో హెచ్చు ద్రవ్యోల్బణం భయాల నేపథ్యంలో ఆర్‌బిఐ దాదాపు రెండేళ్లుగా వడ్డీ రేట్లను తగ్గించడం లేదు.

పొన్నవోలు పిటిషన్ డిస్మిస్

ప్రజాశక్తి-అమరావతి

గత వైసిపి సర్కారులో ఉన్న భద్రతను కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేయాలంటూ మాజీ అదనపు అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ మేరకు జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి సోమవారం తీర్పు చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రస్తుత ప్రభుత్వ పాలకులకు వ్యతిరేకంగా వాదించినందున తనకు ప్రాణహాని ఉందంటూ పొన్నవోలు వాదనను తోసిపుచ్చారు. పొన్నవోలుకు ఎలాంటి ప్రాణహాని లేదని భద్రత సమీక్ష కమిటీ నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు. కాబట్టి పొన్నవోలుకు భద్రతను కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వలేమని తీర్పులో పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ చూపించే రెడ్‌బుక్‌లో పొన్నవోలు పేరు చేర్చారనేది మీడియాలో వచ్చిన వార్తలేనని, మీడియా వార్తల ఆధారంగా దానిపై స్పందించలేమని తేల్చి చెప్పారు.

టిడిపి కూటమికే మద్యం షాపులు : వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి కూటమి పార్టీలకు చెందిన వారి సిండికేట్లు 3వేలకు పైగా మద్యం షాపులు దక్కించుకున్నాయని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో దీన్ని బట్టే చంద్రబాబు ప్రభుత్వ పారదర్శకత, నిష్పాక్షికత ఎంత గొప్పగా ఉందో అర్థమవుతోందని పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎంపిల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ సాగిందని, సాధారణ ప్రజలకు షాపులు దక్కకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. పలు ప్రాంతాల్లో ప్రాణాలు పోతాయని కూడా హెచ్చరించారన్నారు. కూటమి నేతలను కాదని పొరపాటున ఎవరికైనా లాటరీలో షాపు వస్తే లైసెన్స్ ఇస్తారా? లేక 30శాతం శాతం కమిషన్ ఇస్తారా? లేకుంటే చస్తారా ?అంటూ బెదిరించారని ఆమె పేర్కొన్నారు. గత వైసిపి పాలనలో ఓన్లీ క్యాష్ అని గుడిని మింగేస్తే నేడు కూటమి ప్రభుత్వం గుడిని, గుడిలో లింగాన్ని కూడా మింగేస్తున్నారని వ్యాఖ్యానించారు.

టిడిపి ఆఫీసు పై దాడి కేసులో వైసిపి నేతల విచారణ

- మంగళగిరి కోర్టులో ప్రధాన నిందితుడు లొంగుబాటు

ప్రజాశక్తి మంగళగిరి /మంగళగిరి రూరల్

మంగళగిరిలో టిడిపి కార్యాలయంపై 2021 అక్టోబర్ 19న జరిగిన దాడి ఘటనలో పలువురు వైసిపి నాయకులు సోమవారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. విచారణలో భాగంగా ఘటన జరిగిన రోజు వారి కదలికలను నమోదు చేసేందుకు సెల్ ఫోన్లు అప్పగించాల్సిందిగా ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, వైసిపి నేత దేవినేని అవినాష్‌ను కోరారు. అందుకు వారు నిరాకరిస్తూ సెల్ ఫోన్లు అప్పగించమని కోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదని అందువల్ల తాము ఇవ్వబోమని చెప్పారు. విచారణ అనంతరం మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ తమ వద్ద ఉన్న సమాచారంతో వారిని ప్రశ్నలు అడిగి తద్వారా క్రాస్ చెక్ చేసుకున్నామని, వారు పరస్పర విరుద్ధమైన సమాచారం చెబుతున్నారని తెలిపారు. దర్యాప్తునకు సహకరించట్లేదని తెలియజేశారు. ముఖ్యంగా ఇప్పటికే ముద్దాయిలుగా చేర్చిన కొంతమంది వ్యక్తులు గురించి కొన్ని విజువల్స్‌ను ప్రత్యేకంగా చూపించి అడగగా తమకు సంబంధం లేదని నిర్ద్వందంగా తోసిపుచ్చుతున్నారని వివరించారు. ఈ కేసులో ఇప్పటి వరకు 128 మందిని ముద్దాయిలుగా చేర్చామని తెలిపారు. వీరందరిని సి సి ఫుటేజ్ ఆధారంగా, సహనిందితులు తెలియజేసిన సమాచారంతో నిందితులుగా చేర్చామని ఇప్పటి వరకూ మొత్తం 28 మందిని అరెస్ట్ చేశామన్నారు.

లొంగిపోయిన చైతన్య

చైతన్య (ఫైల్)

టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో ప్రధాన నిందితుడు పానుగంటి చైతన్య మంగళగిరి కోర్టులో లొంగిపోయారు. చైతన్య ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రధాన అనుచరుడు. వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా చైతన్య ఉన్నారు. ఈ కేసులో ఏ1గా ఉన్న చైతన్య రాష్ట్రంలో జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే అజ్ఞాతంలోకి వెళ్లారు. అప్పటినుంచి ఇప్పటిదాకా పోలీసుల కళ్లు కప్పి సంచరిస్తూ వచ్చాడు. సోమవారం ఆకస్మికంగా మంగళగిరిలో లొంగిపోయారు. కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. అనంతరం గుంటూరు జైలుకు తరలించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మహిళలు మృతి

ప్రజాశక్తి - యంత్రాంగం

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మహిళలు మృతి చెందారు. ఈ ఘటనలు ఏలూరు, నెల్లూరు జిల్లాల్లో సోమవారం చోటుచేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా వలేటివారిపాళెం మండలం పోకూరు ఎస్‌సి కాలనీకి చెందిన ఆరుగురు కలిసి నందలపూరులోని ఓ వివాహానికి కారులో బయలుదేరారు. కొండారెడ్డిపల్లి మలుపు వద్దకు రాగానే కారు అదుపు తప్పి కాలువలోకి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో కాలే సామ్రాజ్యం (55), లింగాబత్తిన సులోచన (65) అనే మహిళలు మృతి చెందారు. పర్రె చినకొండమ్మ, ప్రియదర్శిని, అమరావతి, ఉదయశ్రీలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఒంగోలులోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం డిఎన్.రావుపేట సమీపంలో హైదరాబాద్ నుంచి ఏలూరుకు వస్తున్న ఎపిఎస్ ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు.

అదే సమయానికి అటువైపుగా వెళ్తున్న ప్రయివేట్ బస్సు సిబ్బంది, అందులో ప్రయాణిస్తున్న వారు ఆర్‌టిసి బస్సు అద్దాలను పగులగొట్టి ప్రయాణికులను బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఏలూరుకు చెందిన పెందుర్తి విమలాభాయి (60) అనే మహిళ మృతి చెందగా 17 మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చింతలపూడి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

తైక్వాండో పోటీల్లో ఏక్తా ప్రియకు బంగారు పతకం

ప్రజాశక్తి-చల్లపల్లి (కృష్ణా జిల్లా)

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో కృష్ణా జిల్లా చల్లపల్లికి చెందిన గూడపాటి ఏక్తా ప్రియ ప్రతిభ కనబరిచారు. తిరుపతిలో ఈ నెల 8, 9 ,10 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఏక్తా ప్రియ అండర్ -14 (18 కేజీ -20 కేజీ) విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు సుబ్బు, జాహ్నవి పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ముగిసిన విజయనగరం ఉత్సవాలు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లా ఉత్సవాలు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా రెండో రోజు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు సోమవారం ముగిశాయి. ఓ వైపు పైడితల్లమ్మవారి పండగ.. మరో వైపు ఉత్సవం సందర్శకులను కట్టిపడేశాయి. 12 వేదికల ద్వారా నిర్వహిస్తున్న వివిధ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మెగా మ్యూజికల్ నైట్, నాటకాలు, నాటికలు, విచిత్ర వేషధారణలు ఆహూతులను అలరించాయి. కళలకు కాణాచి విజయనగరం అన్న పేరుకు తగ్గట్టే ఉత్సవాల్లో ప్రదర్శించిన శాస్త్రీయ సంగీత కచేరీలు వీణుల విందు చేశాయి. భరతనాట్యం, కూచిపూడి వంటి నృత్యకళా ప్రదర్శనలు, జనపద కళారూపాలు, పులివేషాలు గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టాయి. క్రీడా పోటీలు, యుద్ధ క్రీడలు ఆకట్టుకున్నాయి. కవి సమ్మేళనాలు ఆధునిక సమాజ నిర్మాణానికి ఆవిష్కరణలుగా నిలిచాయి. వాయిద్య విన్యాసాలు, పండిత పాండిత్య ప్రదర్శనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు భాషా సంస్కృతిని గుర్తుచేశాయి. ఓవైపు అయోధ్యమైదానంలో సినీ సంగీత కళాకారులు, టివి ఆర్టిస్టుల వినోద వల్లరి కుర్రకారును కిర్రెక్కించాయి. మరోవైపు పుష్పఫల ప్రదర్శనలు, పెంపుడు జంతువుల ప్రదర్శన, దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన చేతివృత్తి ఉత్పత్తుల ప్రదర్శనలతో ఊరంతా సందడే నెలకొంది.

ఘనంగా తొలేళ్ల సంబరం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ప్రముఖులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం పైడితల్లి అమ్మవారి తొలేళ్ల సంబరం సోమవారం ఘనంగా జరిగింది. అమ్మవారి ఆలయం నుంచి కోట వరకు ఘటాలతో ఊరేగింపుగా వెళ్లి కోటలోని రౌండ్ మహల్ వద్ద పూజలు చేశారు. అనంతరం కోట ఎదురుగా ఘటాలను ఉంచి పూజారి రైతులకు వరి విత్తనాలు పంపిణి చేశారు. అంతకుముందు వేకువ జామున అమ్మవారి ఆలయం ఎదురుగా ఘటాలు పెట్టి యాత్రికుల దర్శనం కోసం ఉంచుతారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ వేడుక ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో యాత్రికులు తొలేళ్ల ఉత్సవంలో పాల్గొన్నారు. పులివేషాలు, కర్రసాము, కత్తిసాము, విచిత్ర వేషధారణలతో నగరంలో సందడి నెలకొంది. హోంశాఖా మంత్రి వి అనిత, మాన్సాస్ ఛైర్మన్, పైడితల్లి అమ్మవారి ఆలయం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఇతర కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకొని పట్టువస్త్రాలు సమర్పించారు ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, జడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న అశోక్‌గజపతిరాజు కుటుంబ సభ్యులు

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	74416101	పి రవి	31-07-23	49000	0214-తిరుపతి	24-10-2024 3.30 PM
2	74352227	ఏరోతు మణికంఠ	07-07-23	31000	0215-రాజమండ్రి	22-10-2024 3.30 PM
3	74349761	బిల్లు హర్షిత	07-07-23	25000	0215-రాజమండ్రి	22-10-2024 3.30 PM
4	74415423	కాసుమర్తి వీరవేంకట సత్యనారాయణ	31-07-23	85000	0426-కాకినాడ	23-10-2024 3.30 PM
5	74398745	కసుపర్తి రాజ్ కుమార్	25-07-23	50000	0426-కాకినాడ	23-10-2024 3.30 PM
6	74374837	నీలపరెడ్డి హరిప్రసాద్ రెడ్డి	17-07-23	301000	0473-నెల్లూరు	22-10-2024 3.30 PM
7	75286458	కాటేనేని దివ్య	27-05-24	107900	0704-కడప	22-10-2024 3.30 PM
8	74357981	ఉయ్యాల నాగ మల్లారెడ్డి	11-07-23	40000	0704-కడప	22-10-2024 3.30 PM
9	73516046	మెగావత్ బాబన్న నాయక్	09-05-22	82000	0705-అనంతపూర్	23-10-2024 3.30 PM
10	75177964	ఎస్ గణేష్ రావు	20-04-24	180000	0742-కర్నూలు	22-10-2024 3.30 PM
11	75214846	ఎస్ గణేష్ రావు	04-05-24	106000	0742-కర్నూలు	22-10-2024 3.30 PM
12	74762000	చిన్న రామిరెడ్డి పూర	16-12-23	100000	0742-కర్నూలు	22-10-2024 3.30 PM
13	74371634	బూర్జుల గోపాల్ నాయుడు	15-07-23	76000	0742-కర్నూలు	22-10-2024 3.30 PM
14	74385480	నేరేళ్ల గోపి	20-07-23	64000	0973-గూడూరు	23-10-2024 3.30 PM
15	74380042	బొల్లా పవన్ కుమార్	18-07-23	163000	0993-హిందూపూర్	23-10-2024 3.30 PM
16	74385505	ఎం భారతి	20-07-23	40000	0993-హిందూపూర్	23-10-2024 3.30 PM
17	75016927	సిస్టా రామలక్ష్మి జ్యోతి	14-02-24	596000	1032-అనకాపల్లి	22-10-2024 3.30 PM
18	74756882	గుత్తా వెంకట బాలకృష్ణ	14-12-23	326000	1032-అనకాపల్లి	22-10-2024 3.30 PM
19	74414604	ఒమ్మి మణికంఠేశ్వర రావు	31-07-23	18600	1032-అనకాపల్లి	22-10-2024 3.30 PM
20	74340452	కదురు యేసు బాబు	04-07-23	25000	1034-నరసరావుపేట	22-10-2024 3.30 PM
21	74103112	భోగతి సాయి ప్రత్యూష	06-04-23	205000	1622-తాడిపత్రి	24-10-2024 3.30 PM
22	74364192	అరవేటి నాగశ్వరరావు	13-07-23	25000	1622-తాడిపత్రి	24-10-2024 3.30 PM
23	75259311	బత్తిని లక్ష్మణ మూర్తి	20-05-24	113200	1623-కాసిబుగ్గ	23-10-2024 3.30 PM
24	75252301	దేవరపల్లి వెంకటేశ్వర్లు	17-05-24	799400	1624-పిడుగురాళ్ల	22-10-2024 3.30 PM
25	74018473	వరికల్లు నాగ తేజస్వి	24-02-23	162000	1624-పిడుగురాళ్ల	22-10-2024 3.30 PM
26	75139215	చిట్లూరి రాంబాబు	06-04-24	159000	1641-ఏలూరు	22-10-2024 3.30 PM
27	74895300	చిట్లూరి రాంబాబు	08-02-24	81200	1641-ఏలూరు	22-10-2024 3.30 PM
28	75081188	సాలమ్మగారి శివ ప్రసాదరాజు	12-03-24	405000	2057-రాజంపేట	24-10-2024 3.30 PM
29	73727409	సాంద్ర అనూష	26-09-22	80800	2259-మాచెర్ల	23-10-2024 3.30 PM
30	74353908	ఓరుగంటి సుధాకర్	10-07-23	200500	2275-బద్వేల్	22-10-2024 3.30 PM
31	73490892	జి విజయకుమార్	21-04-22	90000	2280-కళ్యాణదుర్గ్	24-10-2024 3.30 PM
32	75376375	వి రిజ్వాన్ బాషా	25-06-24	482600	2380-రాయచోటి	25-10-2024 3.30 PM
33	74345962	రంగిసెట్టి శ్రీను	06-07-23	55000	2383-పాలకోల్	22-10-2024 3.30 PM
34	75298581	అభిలాష్ కునమనేని	29-05-24	998300	2413-కృష్ణానగర్-విజయవాడ	22-10-2024 3.30 PM
35	74391297	వేల్పుల సురేష్ బాబు	21-07-23	124000	2437-చిలకలూరిపేట	23-10-2024 3.30 PM
36	74673097	శివ పార్వతి దామిశెట్టి	09-11-23	94000	2437-చిలకలూరిపేట	23-10-2024 3.30 PM
37	73671214	కారుమంచి మస్తాన్వలి	23-08-22	36000	2438-యెమ్మిగనూరు	23-10-2024 3.30 PM
38	74407037	గొంగటి శ్రీనివాస్ రెడ్డి (నామినీ -ఈశ్వరమ్మ)	27-07-23	70000	2478-వినుకొండ	23-10-2024 3.30 PM
39	74346851	నేలపాటి తిరుపతిరావు	07-07-23	29000	2513-కావలి	23-10-2024 3.30 PM
40	74371327	పూరిచర్ల సునీత	15-07-23	61400	2642-బాపట్ల	23-10-2024 3.30 PM
41	74471158	ప్రవీణ్ ప్రగడ	21-08-23	60000	2642-బాపట్ల	23-10-2024 3.30 PM
42	74502371	షేక్ ఫక్రుద్దీన్	02-09-23	100000	2825-గాంధీ పార్క్-గుంటూరు	24-10-2024 3.30 PM
43	74525100	గంప రాకేష్	12-09-23	61000	2911-కోడూరు	25-10-2024 3.30 PM
44	74346645	నాయుడుబాబు తమరానా	06-07-23	25000	2948-నర్సీపట్నం	23-10-2024 3.30 PM
45	75149975	సి వెంకటరమణ	12-04-24	150300	2963-పిలేరు	24-10-2024 3.30 PM
46	74372444	అబ్దుల్ సుబుర్	17-07-23	72000	2971-ఉయ్యూరు	22-10-2024 3.30 PM
47	74343613	అబ్దుల్ సుబుర్	05-07-23	45000	2971-ఉయ్యూరు	22-10-2024 3.30 PM
48	74291497	అన్నెం ఆగస్త్య (నామినీ -విశ్వనాథ్ రెడ్డి)	16-06-23	150500	2993-గిద్దలూరు	23-10-2024 3.30 PM
49	74286238	బారెడ్డి భరత్	14-06-23	82000	2993-గిద్దలూరు	23-10-2024 3.30 PM
50	74351905	ముప్పిడి అంజిబాబు	07-07-23	25000	3034-జంగారెడ్డిగూడెం	23-10-2024 3.30 PM
51	74358439	కొత్తపల్లి సురేష్	11-07-23	25000	3034-జంగారెడ్డిగూడెం	23-10-2024 3.30 PM
52	74398413	పారేపల్లి సురేష్	25-07-23	23000	3034-జంగారెడ్డిగూడెం	23-10-2024 3.30 PM
53	74279447	పంతులచెరువు వేణుగోపాల్	12-06-23	79000	3035-కదిరి	25-10-2024 3.30 PM
54	74340522	తొండూరు వేణుగోపాల్	04-07-23	45500	3244-పులివెందుల	25-10-2024 3.30 PM
55	74549114	ఎం ఎస్తేర్ రాణి	20-09-23	130000	4159-సి క్యాంప్ సెంటర్, కర్నూలు	22-10-2024 3.30 PM
56	73124889	మిరియాల సాయి తేజ	13-07-21	12000	4174-గన్నవరం	22-10-2024 3.30 PM
57	75060215	షేక్ ఇమ్రాన్	04-03-24	143500	4189-వేదయపాలెం-నెల్లూరు	22-10-2024 3.30 PM
58	74398324	కె మల్లికార్జున	25-07-23	72000	4246-రామ్ నగర్ అనంతపురం	22-10-2024 3.30 PM
59	74384145	వై వన్నూరు స్వామి	20-07-23	30000	4246-రామ్ నగర్ అనంతపురం	22-10-2024 3.30 PM
60	75149374	కట్టెర మనోహర్	10-04-24	70000	4503-రామలక్ష్మణ్ జంక్షన్	24-10-2024 3.30 PM
61	462857017	కట్టెర మనోహర్	02-05-24	45000	4503-రామలక్ష్మణ్ జంక్షన్	24-10-2024 3.30 PM
62	73963629	శ్రీనివాసరావు చక్కా	31-01-23	81000	4520-లంకెలపాలెం	25-10-2024 3.30 PM
63	74188242	మందా చిన్నారావు	11-05-23	63500	4520-లంకెలపాలెం	25-10-2024 3.30 PM
64	74414353	బోయిన కృష్ణంరాజు	31-07-23	48000	5098-సంతపేట-ఒంగోలు	24-10-2024 3.30 PM
65	75354957	కురుగోడు ఊచీరప్ప	18-06-24	90000	6173-ఆస్పరి	24-10-2024 3.30 PM
66	74409456	ఇ సుంకయ్య	28-07-23	301000	6292-గుత్తి	25-10-2024 3.30 PM
67	74333186	తలారి రమాదేవి	03-07-23	68100	6292-గుత్తి	25-10-2024 3.30 PM
68	74414672	గూడూరు పీరయ్య	31-07-23	285500	6514-ప్రొద్దుటూరు 2	22-10-2024 3.30 PM
69	74384105	తోట గురు స్వామి	21-07-23	230000	6514-ప్రొద్దుటూరు 2	22-10-2024 3.30 PM
70	74372404	ఆర్ మల్లికార్జున్	17-07-23	202500	6514-ప్రొద్దుటూరు 2	22-10-2024 3.30 PM
71	74352148	షేక్ సర్దార్	10-07-23	172000	6514-ప్రొద్దుటూరు 2	22-10-2024 3.30 PM
72	74381027	చింతల మారయ్య	19-07-23	70000	6514-ప్రొద్దుటూరు 2	22-10-2024 3.30 PM
73	74394516	గొర్ల జనార్దన	25-07-23	65000	6514-ప్రొద్దుటూరు 2	22-10-2024 3.30 PM
74	74389042	బుల్లా జోజి	21-07-23	25500	6703-భీమడోల్	22-10-2024 3.30 PM
75	74497176	కమల్ సహా గారి చాంద్ బాషా	01-09-23	50000	6895-ఆత్మకూర్-కర్నూలు	24-10-2024 3.30 PM
76	74366385	పిచేరి సురేష్	13-07-23	32900	6947-సూళ్లూరుపేట	24-10-2024 3.30 PM
77	74423593	కురమ ప్రసాద్	02-08-23	91000	7051-చీపురుపల్లి	24-10-2024 3.30 PM
78	74357816	ఇ వినయ్	11-07-23	50000	7055-వెంకట రమణ కాలనీ, కర్నూలు	22-10-2024 3.30 PM
79	74383117	దుర్గాపు కృష్ణ తేజ	19-07-23	25000	7370-సీతమ్మధార-2	22-10-2024 3.30 PM
80	75337082	తిరుపతి వెంకటరావు	12-06-24	363000	7452-అత్తిలి	24-10-2024 3.30 PM
81	75035247	కొంగరపు ప్రవీణ	21-02-24	236500	7559-సర్పవరం జంక్షన్	23-10-2024 3.30 PM
82	75046414	తమ్ము దుర్గాప్రసాద్	26-02-24	42000	8169-పెడన	22-10-2024 3.30 PM
83	74476422	SK ఫక్రుద్దీన్	22-08-23	97000	8202-అరండల్‌పేట్	24-10-2024 3.30 PM
84	75290549	జంగా అశ్విని	28-05-24	83300	8248-పోతినమల్లయపాలెం	23-10-2024 3.30 PM
85	74461200	లావేటి వైకుంటరావు	17-08-23	76000	8248-పోతినమల్లయపాలెం	23-10-2024 3.30 PM
86	75159238	ధోడ్డి దుర్గాప్రసాద్	15-04-24	226000	8294-S కోట	23-10-2024 3.30 PM
87	75167755	ధోడ్డి దుర్గాప్రసాద్	18-04-24	114900	8294-S కోట	23-10-2024 3.30 PM
88	73869737	యెడూరు హరి	14-12-22	25000	9410-శ్రీనగర్	23-10-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15-10-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

ఆకలి సూచిలో అధమం

ఏమీ లేకపోయినా ఇలాలిమారి కోడి ఇల్లెక్కి కూసిందన్నది లోకోక్తి. పదేళ్ల తమ జమానాలో దేశం అంతైంది ఇంతైందని ప్రధాని మోడీ, బిజెపి, వారి వందిమాగదులు దేశ విదేశాల్లో గొప్పలకు పోతున్న సమయంలో తాజాగా 2024 సంవత్సరానికి ప్రకటించిన ప్రపంచ ఆకలి సూచి (గ్లోబల్ హంగర్ ఇండెక్స్-జిహెచ్ఐ) అదంతా వాగాడంబరమేనని కొట్టిపారేసింది. మొత్తం 127 దేశాల్లో భారత్ 105వ స్థానంలో నిలిచింది. కన్‌సర్న్ వరల్డ్ వైడ్, వెల్త్ హంగర్ లైఫ్ సంస్థలు సంయుక్తంగా జిహెచ్ఐ వివరాలను ఏటా ప్రచురిస్తున్నాయి. అత్యంత సిగ్గు చేటైన విషయం ఏంటంటే.. మన పొరుగునున్న నేపాల్, శ్రీలంక, మయన్మార్, పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ కంటే కూడా ఇండియా వెనకబడటం. తెల్లారి లేస్తే పాక్, అఫ్ఘాన్‌లపై ఒంటికాలిపై లేచే మోడీ సర్కారుకు ఈ పరిణామం తలదించుకోవాల్సిన అగత్యాన్ని కల్పిస్తుంది. ప్రస్తుత నివేదికలో భారత్ స్కోరు 27.3 శాతం. 2016లోని 29.3 శాతం కంటే కొద్దిపాటి మెరుగుదల ఉందనిపించినా పొరుగు దేశాలతో పోల్చితే ఇంకా వెనకబాటే కొనసాగడాన్ని గమనించాలి. ఆకలి సమస్యలో మన దేశం 'తీవ్ర స్థాయి' కేటగిరీలోనే ఉందని జిహెచ్ఐ కుండబద్దలు కొట్టింది. దీన్నిబట్టి స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ప్రజల ఆకలి కేకలు మిన్నంటుతూనే ఉన్నాయని తెలుస్తుంది.

భారత్‌లో పోషకాహార లోపంతో బాధ పడేవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోందన్న జిహెచ్ఐ ఉద్ఘాటన ఆందోళనకర విషయం. సర్వ రోగాలకు హేతువు పోషకాహార లోపమని ఆరోగ్య శాస్త్రాలు నొక్కి వక్కాణిస్తున్నాయి. ఐదేళ్లలోపు చిన్నారుల్లో 2.9 శాతం మంది మృత్యువాత పడుతుండటం విషాదం. 13.7 శాతం మంది పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల సంఖ్య మన దేశంలోనే ఎక్కువ. బాలల్లో 35.5 శాతం మందిలో కుంగుబాటు కనిపిస్తోంది. పరిస్థితులు ఇలా అఘోరిస్తుంటే నేటి బాలలు భావి భారత పౌరులు ఎలా కాగలుగుతారు? జిహెచ్ఐలో దేశాల జాబితాలో భారత్ ఎక్కడో చిట్ట చివరన కునారిల్లడానికి ప్రభుత్వాల వైఫల్యమే కారణం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రతి పౌరునికీ జీవించే హక్కు కల్పించింది. ఆహారం అనేది పౌరుల ప్రాథమిక హక్కు. యుపిఎ ప్రభుత్వం ఆహార భద్రతా చట్టం తెచ్చింది. మూడింట రెండు వంతుల జనాభా ఆ చట్టం కిందకు వస్తారు. ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున సబ్సిడీపై ఆహార ధాన్యాలివ్వాలి. మోడీ ప్రభుత్వం ఈ చట్టం నిర్వీర్యానికి చేయని ప్రయత్నం లేదు. కరోనా సమయంలో అదనంగా ఇచ్చిన ఉచిత బియ్యం, గోధుమల మాటున అంతకుముందు నుంచీ సబ్సిడీపై ఇస్తున్న ఆహార ధాన్యాలకు ఎగనామం పెట్టింది. రైతుల నుంచి ఎంఎస్‌పిపై ధాన్యాల సేకరణను తగ్గించింది. ఎఫ్‌సిఐని కుదించింది. సెంట్రల్ వేర్ హౌసింగ్‌ను డీమోనిటైజేషన్ పైప్‌లైన్‌లో పెట్టింది. ప్రజాపంపిణీ వ్యవస్థకు గండి కొడుతోంది. నగదు బదిలీని పాదుకొల్పుతోంది. నూతన జాతీయ విద్యావిధానం పేరిట అంగన్‌వాడీ కేంద్రాల ప్రైవేటీకరణ, ఎత్తివేత, విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచి పిల్లల మధ్యాహ్న భోజనానికి మంగళం, ఇలాంటి ఎన్నో కుసంస్కరణలకు ఒడిగట్టింది. ధరల పెరుగుదల సరేసరి. వాటి ప్రభావమే ఆకలి సూచీలో భారత్‌కు చివరి స్థానాలను పదిలపర్చింది.

ప్రపంచంలో 2030 నాటికి ఆకలి సమస్య లేకుండా చేయాలన్న లక్ష్యం సాకారం అయ్యే సూచనలు కనిపించట్లేదని జిహెచ్ఐ నివేదిక స్పష్టం చేసింది. 127 దేశాల్లో 42 దేశాలు ఇప్పటికీ తీవ్ర ప్రభావ కేటగిరీలో ఉండటమే ఆ అభిప్రాయానికి కారణం. ఆకలి, వాతావరణ మార్పులు, లింగ అసమానత్వం.. ఈ మూడింటికీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉందన్న నివేదిక అంచనా పాలకులకు ఆక్షేపణీయమైనది. వివక్షా పూరిత నిబంధనలు, లైంగిక హింస మహిళలకు, మైనార్టీలకు ఆహార భద్రతను దూరం చేస్తున్నాయన్నది మన దేశంలోనూ అనుభవపూర్వకమే. వాతావరణ మార్పులు సైతం ఆహార భద్రతకు ప్రతిబంధకంగా తయారయ్యాయన్నదీ నిజమే. జనీవాకు చెందిన ఎన్విరాన్‌మెంట్ నెట్‌వర్క్ అక్టోబర్ 16ను ప్రపంచ ఆహార హక్కు దినోత్సవంగా ప్రకటించి అమలు చేస్తోంది. ఆ స్ఫూర్తితోనైనా ప్రభుత్వాలు తమ ప్రజల ఆహార భద్రతకు, పౌష్టికాహార కల్పనకు పూచీ పడాలి.

మహనీయుల మాట

స్త్రీల జీవిత లక్ష్యం ప్రేమ, పెళ్లి, పిల్లల్ని కనడం మాత్రమే కాదు. మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలి. అందుకు వారికి ఉద్యోగం కావాలి. పని చేయడానికి వీలుగా మహిళల వేషధారణ లోనూ మార్పు రావాలి.

- బార్బరా బోడికన్,
మహిళా హక్కుల కార్యకర్త.

విస్తరణ కోసం సామ్రాజ్యవాదం పాట్లు - ప్రమాదాలు

ప్రభాత్ పట్నాయక్

"తన ప్రభావాన్ని, తన పెత్తనం కింద ఉండే భూభాగాన్ని సైతం విస్తరించుకోడానికి ద్రవ్య పెట్టుబడి అనివార్యంగా తీవ్రంగా పాటు పడుతుంది" అని లెనిన్ తన ప్రసిద్ధ గ్రంథం "సామ్రాజ్యవాదం-పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ"లో పేర్కొన్నారు. సామ్రాజ్యవాద దేశాలు వాటిలో అవి తీవ్ర శత్రుత్వంతో తలపడుతున్న కాలంలో లెనిన్ ఈ గ్రంథాన్ని రాశారు. ఆ కాలంలో ప్రత్యర్థులుగా ఉన్న ఆ యా దేశాల ద్రవ్య పెట్టుబడులు అప్పటికే ప్రపంచాన్ని తమ నడుమ పంచుకుని వున్నందున ఇక విస్తరించడానికి అదనంగా మిగిలిన జాగా అంటూ ఏదీ లేకపోయింది. అందుచేత తమ తమ పెత్తనాల కింద ఉన్న ప్రాంతాలను మళ్ళీ మరోసారి పునర్విభజన చేసుకోవడం మినహా వారికి వేరే దారి లేకపోయింది. అందుకు పరస్పరం యుద్ధాలలో తలపడడం తప్ప వేరే పద్ధతి లేకుండా పోయింది. ఐతే ఆ యుద్ధాలు సామ్రాజ్యవాదం మొత్తంగా బలహీన పడడానికే దారి తీశాయి. అంతేకాక, సామ్రాజ్యవాద పెత్తనం నుండి విడిపోయి విప్లవాల ద్వారా సోషలిస్టు దేశాలు ఏర్పడడానికి, ఆ సోషలిస్టు దేశాల మద్దతుతో అనేక వలస దేశాలు సామ్రాజ్యవాదుల ఆధిపత్యం నుంచి బైట పడడానికి కూడా ఆ పరిస్థితులు దారి తీశాయి.

అనంతర కాలంలో పెట్టుబడి కేంద్రీకరణ కొనసాగింది. అంతేగాక అది బలపడింది. ఆ శక్తితోనే ద్రవ్య పెట్టుబడి ఇప్పుడు సామ్రాజ్యవాదుల నడుమ ఉండే వైరుధ్యాన్ని అదుపు చేయగలుగుతోంది. అక్కడితో ఆగకుండా ఇప్పుడు యావత్తు ప్రపంచమూ తన స్వైర విహారానికి దాసోహం అనాలనే వైఖరి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐక్యంగా వ్యవహరిస్తున్న సామ్రాజ్యవాద శిబిరం ఒకప్పుడు తన పెత్తనం కింద ఉన్న భూభాగాల్లో మళ్ళీ పెత్తనం చెలాయించడానికి తయారౌతోంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి, సామ్రాజ్యవాదం తమ లక్ష్యాలను నెరవేర్చుకోడానికి రెండు మార్గాలను అనుసరిస్తున్నాయి. మొదటిది: ప్రపంచం మొత్తం మీద నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థను బలవంతంగా రుద్దడం. ఈ విధానాలు వలస విముక్తి అనంతరం ఆ యా దేశాలు సాధించిన పురోగతిని దెబ్బ తీస్తాయి. రెండవది: ఈ మొదటి ప్రయత్నం పని చేయని చోట్ల యుద్ధాలను పురికొల్పడం.

నయా ఉదారవాద వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని బలహీన పరచింది. తన ఉత్పత్తి కార్యకలాపాలనన్నింటినీ తక్కువ వేతనాలకే పని చేసే కార్మికులుండే మూడవ ప్రపంచ దేశాలకు తరలించుకు పోతానని బెదిరిస్తూ అది అభివృద్ధి చెందిన దేశాల కార్మిక వర్గాన్ని బెదిరిస్తోంది. ఆ విధంగా అక్కడ వేతనాలను పెరగనివ్వకుండా స్తంభింపజేసింది. ఉత్పత్తి కార్యకలాపాలు తరలివచ్చిన మూడవ ప్రపంచ దేశాలలో సైతం కార్మికుల నిజ వేతనాలలో పెరుగుదల ఏమీ లేదు. అక్కడ నిరుద్యోగం ఏ మాత్రమూ తగ్గకపోవడమే దీనికి కారణం. వేతనాలలో ప్రపంచం మొత్తం మీద ఎక్కడా పెరుగుదల లేకపోవడంతో బాటు శ్రామిక ఉత్పాదకత బాగా పెరిగింది. దాని ఫలితంగా ఆర్థిక సంపదలో పెట్టుబడిదారుల వాటా బాగా పెరిగింది. ముఖ్యంగా సంపన్న దేశాల వాటా బాగా పెరిగింది. ఆర్థిక అసమానతలు వేగంగా పెరిగిపోయాయి. దానితోబాటు శ్రామికుల వేతనాలలో పెరుగుదల లేని కారణంగా వారిలో అత్యధికులు, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాల శ్రామికులు పోషకాహార లేమితో బాధ పడుతున్నారు. మరోపక్క సంపన్నుల వద్ద పోగుబడే సంపద ఎంత పెరిగినా, వారి వినిమయం ఆ మేరకు పెరగదు. కనుక సమాజంలో అధికోత్పత్తి సమస్య ముందుకొచ్చింది (అధికోత్పత్తి అంటే ఉత్పత్తి అయ్యే సరుకుల పరిమాణం పెరగడం అని మాత్రమే అనుకోరాదు. ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉత్పత్తి ఉంటే అది అధికోత్పత్తి అవుతుంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఉత్పత్తి అయ్యే సంపద ఇదివరకటి స్థాయిలోనే ఉన్నా అది అధికోత్పత్తి అవుతుంది.).

ఈ అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడానికి కీన్స్ సూచించిన మార్గం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. ఆ మార్గం ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థలో అమలు చేయడం ప్రభుత్వాలకి సాధ్యం కాదు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి దేశంలో డిమాండ్‌ను బలపరచడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది ద్రవ్య లోటును బాగా పెంచి రుణాలు తెచ్చి దానిని ఖర్చు చేయడం. రెండవది సంపన్నుల మీద అధికంగా పన్నులు వేసి ఆ ధనం ఖర్చు చేయడం. ఈ రెండు మార్గాలూ నయా ఉదారవాదానికి అంగీకారం కాదు. దానిని కాదని ఏ దేశమైనా ముందుడుగు వేస్తే వెంటనే ఆ దేశం నుండి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒక్కపాటున తరలిపోతుంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడుతుంది. అందుచేత ప్రతీ దేశమూ దాని నిబంధనలకు తలొగ్గి వ్యవహరిస్తున్నది.

నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థలో అనివార్యంగా తలెత్తిన ఈ అధికోత్పత్తి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మాంద్యంలోకి నెడుతోంది. ఇదే సమయంలో నయా ఫాసిజం ఉవ్వెత్తున ముందుకొస్తోంది. ఈ నయా ఫాసిస్టు శక్తులతో కార్పొరేట్లు జత కట్టడానికి అనుకూలంగా ఉంటాయి. ఎందుకంటే నయా ఫాసిజం ప్రజానీకపు దృష్టిని ప్రస్తుత ఆర్థిక దోపిడీ నుంచి పక్కకు మళ్ళించగలిగే శక్తి కలిగివుంది. నయా ఫాసిస్టులు ప్రజల ముందు వారి నిత్య జీవితపు భౌతిక పరిస్థితుల గురించి కాక, ఆ ప్రజల్లోని ఏవో కొన్ని మైనారిటీ సమూహాలపై (అవి మత పరంగా కాని, జాతి పరంగా గాని మైనారిటీలు కావచ్చు) విద్వేషాన్ని రెచ్చగొట్టి వారిని పరాయివారిగా చిత్రిస్తుంది. కొన్ని దేశాలలో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. మరికొన్ని దేశాలలో అధికారం కోసం అర్రులు చాస్తున్నాయి. ఉదారవాద ప్రజాస్వామ్య వ్యవస్థల్లో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని పూర్తిగా చేజిక్కించుకోడానికి సాపేక్షంగా కొంత సమయం పట్టవచ్చు.

ఈ నయా ఫాసిస్టు శక్తులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ యా దేశాలలో అధికోత్పత్తి సమస్య పరిష్కారం కాదు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నయా ఉదారవాద చట్రం లోపలే నడుస్తూ వుంటుంది. అందుచేత అక్కడ ప్రభుత్వ వ్యయం పెంచి అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడం ఆ నయా ఫాసిస్టు ప్రభుత్వాలకి కూడా సాధ్యం కాదు.

ఆ యా దేశాల ప్రభుత్వాలు ఆర్థిక మాంద్యం సమస్యని పరిష్కరించడంలో విఫలం అయినందువల్ల అక్కడ నయా ఫాసిస్టు శక్తులు బలపడితే దానికి సామ్రాజ్యవాదాన్ని ఎలా బాధ్యుల్ని చేస్తారు మీరు? అని కొందరు అడగవచ్చు. సమాధానం ఒక్కటే. ఆర్థిక మాంద్యం నుండి బైట పడాలంటే ఏ దేశమైనా నయా ఉదారవాద చట్రం పట్టునుండి బైట పడాలి. అలా బైట పడేందుకు ఏ దేశమైనా ప్రయత్నిస్తే వెంటనే సామ్రాజ్యవాద దేశాలు, మరీ ముఖ్యంగా అమెరికా ఆ దేశం మీద ఆంక్షలు విధిస్తాయి. ఆ విధంగా సామ్రాజ్యవాదం తన గతకాలపు పెత్తనాన్ని తిరిగి సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచమంతటా ప్రజానీకాన్ని తీవ్ర దారిద్ర్యంలోకి, కడగండ్లలోకి నెట్టడమే కాకుండా నయా ఫాసిస్టు శక్తులు బలపడడానికి సైతం ఊతం ఇస్తున్నాయి.

ఇక సామ్రాజ్యవాదం అనుసరించే రెండో మార్గం యుద్ధాలను పురికొల్పడం. ప్రస్తుతం నడుస్తున్న రెండు యుద్ధాలూ ప్రపంచాన్ని వినాశనం అంచుకు నెడుతున్నాయి. ఈ రెండు యుద్ధాలూ ఇలా కొనసాగడానికి వాటి వెనుక సామ్రాజ్యవాదం పోషిస్తున్న పాత్రే ప్రధాన కారణం. అంతే కాదు, ఈ రెండు యుద్ధాలూ అణు యుద్ధాలుగా మారిపోయే ప్రమాదం కూడా ఉంది.

ఉక్రెయిన్ యుద్ధాన్నే తీసుకోండి. సోవియట్ యూనియన్ పతనం అయిన తర్వాత ఇకముందు నాటో ను తూర్పు దిశగా విస్తరించబోము అని సామ్రాజ్యవాద దేశాలు మిఖాయిల్ గోర్బచేవ్ కు హామీ ఇచ్చాయి. కాని దానిని ఉల్లంఘించి ఉక్రెయిన్ వరకూ విస్తరించాయి. వాస్తవానికి ఉక్రెయిన్ కూడా నాటోలో చేరడానికి సుముఖత చూపలేదు. ఆ దేశంలో ఎన్నికల్లో గెలిచి దేశాధ్యక్షుడు అయిన విక్టర్ యానుకోవిచ్ నాటోలో చేరడానికి అంగీకరించలేదు. దానితో అతడిని కుట్ర ద్వారా కూలదోశారు. ఆ దేశానికి అమెరికా ప్రతినిధిగా వ్యవహరించిన విక్టోరియా న్యూలాండ్ ఉక్రెయిన్ లో గతంలో హిట్లర్ కు అనుచరుడుగా వ్యవహరించిన స్టెపాన్ బండేరా కు చెందిన మద్దతుదారులను ఈ కుట్ర తర్వాత గద్దెనెక్కించారు. ఈ కొత్త తొత్తు ప్రభుత్వం నాటో కూటమిలో చేరడానికి సిద్ధపడింది. అంతేగాక, ఉక్రెయిన్ లో రష్యన్ భాష మాట్లాడే ప్రజలు ఎక్కువగా ఉన్న డాన్‌బాస్ ప్రాంతం మీద దాడికి తలపడి వేలాది మంది ప్రాణాలు తీసింది. దాంతో రష్యా జోక్యం చేసుకోవలసి వచ్చింది.

ఈ యుద్ధం కొనసాగడానికి రష్యా ప్రధాన కారణమా లేక సామ్రాజ్యవాదులా అన్నది ప్రశ్న. దీనిని నిగ్గు తేల్చాలంటే ఒకే ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ఇప్పుడు ఉక్రెయిన్ కు, రష్యాకు మధ్య శాంతి ఒప్పందం జరగకుండా అడ్డు పడుతున్నదెవరు? గతంలో ఫ్రాన్స్, జర్మనీ చొరవ చేసి ఈ రెండు దేశాలకూ నడుమ ఒక ఒప్పందం జరగడానికి కృషి చేశాయి. దానినే మిన్స్క్ ఒప్పందం అంటారు. ఆ ఒప్పందం మీద ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు సంతకం చేసే లోగానే అమెరికా పనుపున అప్పటి బ్రిటిష్ ప్రధాని బోరిస్ జాన్సన్ హుటాహుటిన కీవ్ పట్టణానికి వెళ్ళి ఆ సంతకాలు జరగకుండా అడ్డుపడ్డాడు. పోనీ, సామ్రాజ్యవాద దేశాలలో కనీసం ఫ్రాన్స్, జర్మనీ అయినా శాంతి కావాలి అని తాపత్రయంతో ఉన్నాయి అనుకుందామా అంటే అదీ లేదు. ఈ మధ్యనే జర్మనీ దేశాధినేత ఏంజెలా మెర్కెల్ ఒక ప్రకటన చేసింది. మిన్స్క్ ఒప్పందం అనేది ఉక్రెయిన్ యుద్ధానికి పూర్తిగా సిద్ధపడేవరకూ వ్యవధి తీసుకోడానికి ఒక సాకుగా మాత్రమే ప్రతిపాదించాం అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవానికి ఈ యుద్ధం వెనుక అసలు లక్ష్యం ఏమంటే రష్యా దేశాన్ని సామ్రాజ్యవాదుల పెత్తనం కిందకు తీసుకురావడమే. రష్యాకు బోరిస్ ఎల్సిన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు దాదాపు రష్యా సామ్రాజ్యవాదుల పెత్తనం కిందకు పోయినంత పనైంది.

ఇక రెండో యుద్ధాన్ని తీసుకోండి. ఇజ్రాయిల్ అత్యంత క్రూరంగా, నిర్దాక్షిణ్యంగా పాలస్తీనా ప్రజలమీద అదే పనిగా దాడులు చేస్తూనే వుంది. ఇప్పుడు ఆ దాడులు లెబనాన్ కు కూడా వ్యాపించాయి. అమెరికా సామ్రాజ్యవాదం ఇజ్రాయిల్ లోని జాత్యహంకార ప్రభుత్వానికి పూర్తి అండగా నిలిచింది. ఇజ్రాయిల్ ప్రభుత్వ నేతలకు అమెరికా రాజకీయాలను ప్రభావవంతం చేసే శక్తి ఉన్నందునే ఈ మద్దతు పొందగలుగుతోంది అని పైపైన చూస్తే అనిపిస్తుంది. కాని అది పూర్తి గా తప్పు. బైట నుండి వలసదారులుగా పాలస్తీనా వచ్చి ఆఖరికి ఆ దేశస్తులైన పాలస్తీనా ప్రజలనే అక్కడినుంచి వెళ్ళగొట్టే "వలసదారీ సామ్రాజ్యవాదం" (సెటిలర్ కొలోనియలిజం)లో పాత్రధారి ఇజ్రాయిల్ అయినా. అసలు సూత్రధారి మాత్రం సామ్రాజ్యవాదమే. ఆ వలసదారీ సామ్రాజ్యవాద విస్తరణ కోసమే ఇజ్రాయిల్ అక్కడ పాలస్తీనా జాతిని మొత్తంగా తుడిచి పెట్టడానికి పూనుకుంది. ఆ మధ్య ఆసియా ప్రాంతాన్ని మొత్తంగా ఇజ్రాయిల్ ద్వారా తన ఆధీనం లోకి తెచ్చుకోవడమే సామ్రాజ్యవాదం అసలు లక్ష్యం.

హమాస్ దుందుడుకుగా వ్యవహరించినందువల్లనే ఈ యుద్ధం మొదలైందని కొందరు వాదిస్తున్నారు. ఇజ్రాయిల్ ది ప్రతీకారంగానే పరిగణిస్తున్నారు. కాని ఈ యుద్ధం కొనసాగడానికి ఎవరు కారణమో నిగ్గు తేల్చాలంటే ఇందాకటి ప్రశ్ననే ఇక్కడ కూడా వేసుకోవాలి. ఇప్పుడు మధ్య ఆసియాలో శాంతి నెలకొనడానికి ఎవరు ఆటంకం? పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తిస్తూ...ఐరాస లో 194వ సభ్య దేశంగా ప్రకటించడానికి ఐరాస జనరల్ అసెంబ్లీలో తీర్మానం పెట్టిన ప్రతీసారీ దానిని వీటో చేస్తున్నది అమెరికానే. ఆ తీర్మానాన్ని ఆమోదించడం వలన ఆ ప్రాంతంలో సుస్థిరమైన శాంతిని నెలకొల్పడానికి సాధ్యపడుతుంది. ఒకవైపు ఇజ్రాయిల్, పాలస్తీనా రెండు దేశాలుగా పరిగణించడానికి అంగీకరిస్తూనే అమెరికా దానిపై తీర్మానాన్ని వీటో చేయడం బట్టి అమెరికా పాలస్తీనాను ఒక దేశంగా అంగీకరించడం అనేదే బూటకం అని స్పష్టం ఔతోంది. ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి అంటూ అప్పుడప్పుడూ అమెరికా చేసే హడావుడి అంతా ఒక నాటకం. ఇజ్రాయిల్ ప్రభుత్వం మాత్రం అమెరికా అందిస్తున్న పూర్తి దన్నుతో విర్రవీగుతూ విచ్చలవిడిగా వ్యవహరిస్తోంది. ఈ దాడులు తీవ్రం అవుతున్నకొద్దీ అది ఒక అణుయుద్ధంగా మారిపోయే ప్రమాదం నడినెత్తిన ఉంది.

ఆ విధంగా సామ్రాజ్యవాదం ఒక పక్క నయా ఉదారవాదాన్ని, రెండో పక్క యుద్ధాన్ని సాధనాలుగా చేసుకుని తన ప్రపంచ వ్యాప్త పెత్తనానికి ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నం ఒక పక్క నయా ఫాసిజానికి, రెండో పక్క మానవ జాతి వినాశనానికి దారి తీస్తుంది.

(స్వేచ్ఛానుసరణ)

> అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి, సామ్రాజ్యవాదం తమ లక్ష్యాలను నెరవేర్చుకోడానికి రెండు మార్గాలను అనుసరిస్తున్నాయి. మొదటిది: ప్రపంచం మొత్తం మీద నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థను బలవంతంగా రుద్దడం. ఈ విధానాలు వలస విముక్తి అనంతరం ఆ యా దేశాలు సాధించిన పురోగతిని దెబ్బ తీస్తాయి. రెండవది: ఈ మొదటి ప్రయత్నం పని చేయని చోట్ల యుద్ధాలను పురికొల్పడం.

> ఈ నయా ఫాసిస్టు శక్తులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ యా దేశాలలో అధికోత్పత్తి సమస్య పరిష్కారం కాదు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నయా ఉదారవాద చట్రం లోపలే నడుస్తూ వుంటుంది. అందుచేత అక్కడ ప్రభుత్వ వ్యయం పెంచి అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడం ఆ నయా ఫాసిస్టు ప్రభుత్వాలకి కూడా సాధ్యం కాదు.

నివాళి

ఈ పాపం ఎవరిది?

వెన్నెముక, గుండె, క్లోమం...ఒక్కొక్కటిగా ఆయన అవయవాలన్నీ బలహీన పడ్డాయి. జైలులో ఒంటరిగా అండా సెల్‌లో ఉంచారు. నిరంతర నొప్పి, తరచుగా మూర్ఛపోవడం, మూత్ర సమస్యలు... ఇవన్నీ జీవితంలో భాగమై చివరికి ఆయనను భౌతికంగా లేకుండా చేశాయి. ఆయన విషాద మరణం రాజ్యాధికారాన్ని ప్రశ్నించే వారికి నేర న్యాయ వ్యవస్థ అందించే కఠినమైన సవాళ్లను బహిర్గతం చేస్తుంది. మానవ హక్కుల కోసం ఉద్యమించిన విద్యావేత్త, సామాజిక క్రియాశీలత కలిగిన మేధావి ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాను ఈ వ్యవస్థ తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద మోసపూరిత ఆరోపణలకు పదేళ్ల క్రూరమైన ఖైదు అనుభవించాల్సి వచ్చింది. ఆయన ఒక్కసారి కాదు. రెండుసార్లు నిర్దోషిగా విడుదల అయినప్పటికీ, అందిన స్వేచ్ఛ మాత్రం స్వల్పకాలికం!

బొంబాయి హైకోర్టు ఐదున్నరేళ్ల ఏకాంత నిర్బంధం తర్వాత జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. అయితే 24 గంటల తర్వాత, ఆ ఉత్తర్వుపై సుప్రీంకోర్టు స్టే విధించడం, స్వేచ్ఛను హరించడం 90 శాతం వికలాంగ రాజకీయ ఖైదీగా మరింత కష్టతరమైన విషయం. గత పదేళ్లుగా ఆయన ఎదుర్కొన్న జైలు శిక్ష ఆయనను జీవచ్ఛవంగా మార్చివేసింది.

ప్రొఫెసర్ సాయిబాబాతో పాటు మరో ఐదుగురికి మావోయిస్టులతో సంబంధాలున్నాయని గడ్చిరోలి జిల్లా కోర్టు 2017లో దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు విధించింది. అప్పటి నుండి ఆయన నాగ్‌పూర్ సెంట్రల్ జైలులో ఒంటరిగా నిర్బంధించబడ్డాడు.

సాయిబాబా జీవితాంతం విద్యార్థులకు బోధించడానికి ఇష్టపడేవారు. అంతేగాక, నిరంతరం అత్యంత అణగారిన ప్రజల కోసం తపనపడ్డారు. వెనుకబడిన వర్గాలు చైతన్యవంతం కావడానికి విద్య అవసరం. దాని కోసం, వారికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలి. విద్య మాత్రమే కాదు, నాణ్యమైన విద్య ఉండాలనే సంకల్పంతో ముప్పై ఐదు సంవత్సరాలు బోధనను తన ఆయుధంగా మలచుకున్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థ తీరు చూస్తుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు దూరమవుతున్నట్లు కనిపిస్తున్నదని ఆయన ఆందోళన చెందారు. సమాన విద్యావకాశాలు పూర్తిగా మృగ్యమై పోయాయని మదన పడ్డారు. దళిత ఆదివాసీ విద్యార్థులకు పేరెన్నిక గల సంస్థలు, విశ్వవిద్యాలయాలలో ప్రవేశం లేదు. ఒకవేళ ప్రవేశం లభించినా వారు విశ్వవిద్యాలయాలలో నిరంతరం వివక్షకు గురవుతున్నారు. దీంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

ఆయన విషాద మరణం రాజ్యాధికారాన్ని ప్రశ్నించే వారికి నేర, న్యాయ వ్యవస్థ అందించే కఠినమైన సవాళ్లను బహిర్గతం చేస్తుంది. ప్రొఫెసర్ సాయిబాబా కవి, రచయిత, నిష్ణాతుడైన ఉపాధ్యాయుడు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ క్యాంపస్‌లో మండల్ కమిషన్ ఆందోళన ఉధృతంగా సాగుతున్న సమయంలో ప్రొఫెసర్ సాయి బాబా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆయన ప్రొగ్రెసివ్ స్టూడెంట్ ఫ్రంట్‌తో అనుబంధం కలిగి ఉన్నారు. రిజర్వేషన్లకు అనుకూలంగా క్యాంపస్‌లో జరిగిన ఉద్యమానికి నాయకత్వం వహించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం నుండి వచ్చిన ప్రొఫెసర్ సాయిబాబా ఎం.ఏ ఇంగ్లీష్ అభ్యసించడానికి సెంట్రల్ యూనివర్శిటీలో చేరారు. తరువాత ఇఫ్లూ లో పోస్ట్ డాక్టరల్ స్టడీస్ పూర్తి చేశారు. సాయిబాబా జీవితాంతం పలు ఉద్యమాలతో సంబంధం కలిగి ఉన్నారు. ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరమ్ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. మానవ హక్కుల సమస్యలపై పనిచేశారు. 1993లో రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 35 రోజుల సుదీర్ఘ నిరాహారదీక్షలో సాయిబాబా భాగమయ్యారు. కర్కశ ప్రభుత్వం ఆయన పట్ల అత్యంత క్రూరంగా వ్యవహరించింది.

కడుపు నిండా దు:ఖం గుండెల నిండా ఆవేశం వున్నది కానీ నిస్సహాయులుగా వున్నాం. తీర్పులకు న్యాయానికి సంబంధం లేని దేశంలో, ఏ దిక్కు వెళ్ళాలో తెలిసినా బలహీనంగా ఉన్నాం. సాంస్కృతిక పక్షవాతంతో మెదళ్ళు చచ్చుబడిపోయి వున్నాం. పెద్దగా కదల్లేక పోతున్నాం, మెదల్లేక పోతున్నాం. గొంతు విప్పలేక పోతున్నాం. ఏమిటి ఘోరం? ఈ శిక్షలేమిటి? ఎన్నో ఉరితీతలకు సమానమైన అండా సెల్‌లో చక్రాల కుర్చీతో ఏకాంత వాసం! ప్రాణాల్ని పీల్చే శీతల వాయువుల దాడిలో.. గజదొంగలు పడ్డ దేశంలో... వాళ్ళందరి నుంచి నిన్నెలా రక్షించుకోవాలో నిన్నెలా మిగుల్చుకోవాలో తెలియ లేదు బాబా!

ఇది నిస్సహాయుల ఆత్మఘోష.

- డా.ఎం.సురేష్ బాబు,
సెల్ :9989988912



జనవాక్యం

'అగ్నిపథ్' వద్దంటున్న యువత

భారత త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకొచ్చింది. దాంతో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అయినా వెనక్కి తగ్గని కేంద్రం ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ విభాగాల్లో ఈ అగ్నిపథ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. ఈ పథకంలో పాత విధానంలో ఉన్న దీర్ఘకాలిక పదవీ కాలం, పెన్షన్ వంటి ఇతర ప్రయోజనాలు ఉండవు. సాయుధ దళాలలో చేరాలని ఆకాంక్షిస్తున్న వారు కొత్త పథకం నిబంధనలతో నిరాశ చెందారు. తక్కువ సేవా కాలం, విరమణ పొందిన వారికి ఎటువంటి పెన్షన్ నిబంధనలు లేకపోవడం... మిగిలిన పూర్తి స్థాయి సైనికులతో పోలిస్తే ఈ పథకం ద్వారా ఉద్యోగంలో చేరిన యువతకి ఉద్యోగ భద్రత తక్కువనే చెప్పాలి. ఈ పథకాన్ని ప్రవేశపెట్టే ముందు, దీనిపై ప్రభుత్వం ఎలాంటి చర్చ పెట్టలేదు. పార్లమెంటులో గానీ, పార్లమెంటు స్టాండింగ్ కమిటీలో గానీ, ప్రజా బాహుళ్యంలో గానీ ఏ చర్చా జరపలేదు. ప్రకటించే ముందు ప్రజలకు అసలు దీని గురించి సమాచారం ఇవ్వనే లేదు.

సాయుధ బలగాల్లో సైనిక తాత్కాలిక నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన 'అగ్నిపథ్' పథకంపై ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. ఈ పథకం కింద సైన్యంలో చేరే సైనికుల భవిష్యత్‌పై భయాందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. అగ్నిపథ్ పథకంలో, యువత 4 సంవత్సరాల గడువుకు మాత్రమే నియమించబడుతుంది. ఈ కాలంలో వారికి సైన్యంలో చేరిన అనుభవం ఉన్నా, ఉద్యోగ భద్రత లేకపోవడం అనేక కష్టాలను కలిగిస్తుంది. నాలుగు సంవత్సరాల తర్వాత, వారు తిరిగి నిరుద్యోగితకు గురవుతారు. ఇది వారి భవిష్యత్తు కోసం ఒక పెద్ద సమస్య. అత్యంత దుర్భేద్యమైన రక్షణ వ్యవస్థ కలిగిన భారత దేశంలో ఈ తరహా పథకం ప్రవేశ పెట్టడం వలన ప్రపంచ దేశాలలో మన రక్షణ వ్యవస్థ పట్ల పలురకాల సందేహాలు వ్యక్తమయ్యే అవకాశం వుంది. ఇజ్రాయిల్ లాంటి దేశాల్లో అమలు చేస్తున్న స్వల్పకాలిక సైనిక నియామకాలు మన దేశ రక్షణ పరిస్థితులకు ఆపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒంటెత్తు పోకడలకు పోతోంది. దేశంలోని యువతకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు, దేశ భద్రతలో పూర్తి స్థాయి భాగస్వామ్యం ఉండేలా, సైన్యంలో శాశ్వత ప్రాతిపదికిన నియామకాలు చేపట్టేందుకు కేంద్ర పెద్దలు ఆలోచన చేస్తూ ప్రస్తుతం అమలులో వున్న 'అగ్నిపథ్' పథకాన్ని రద్దు చేయాలి.

- అప్పన్న గొనప,
విశాఖపట్నం.

రాష్ట్రంలో ఐఎఎస్‌ల కొరత

- కావాల్సింది 239 మంది
- ఉన్నది 194 మందే!

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

రాష్ట్ర విభజన జరిగిన అనంతరం రాష్ట్రాన్ని ఐఎఎస్ అధికారుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రానికి 239 మంది ఐఎఎస్ అధికారులు అవసరం ఉండగా ప్రస్తుతం 194 మంది మంది పనిచేస్తున్నారు. ప్రతి ఏడాది అధికారుల కేటాయింపులు తక్కువగా ఉంటున్నా రిటైర్మెంట్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే 13 మంది రిటైరవగా, ఈ నెలాఖరుకు గోపాలకృష్ణ ద్వివేది, డిసెంబరు నెలాఖరుకు బుడితి రాజశేఖర్, మరో అధికారి భాస్కర్ పదవీ విరమణ చేయనున్నారు. దీంతో సమస్య మరింత తీవ్రం కానుంది. ప్రస్తుతం ఉన్న క్యాడర్లో అధికారులు ఒక్కొక్కరు రెండు నుండి మూడు డిపార్టుమెంటులు చూస్తున్నారు. దీంతో వాటిపై పట్టు కూడా సాధించలేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీక్షలు చేయాల్సి వచ్చినప్పుడల్లా ఒక డిపార్టుమెంటు సమీక్షలో మరో డిపార్టుమెంటు సమీక్షనూ చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి కావాల్సినంతమంది అధికారులను కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రాన్ని కోరుతున్నారు. ఇటీవల ప్రధానిని కలిసినప్పుడు ఈ విషయం ప్రస్తావించారు. తాజాగా ఒక నివేదిక తయారు చేయాలని సాధారణ పరిపాలనశాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. గతంలో నివేదికలు ఉన్నా రిటైర్మెంట్లు, కేటాయింపులు ఉండటంతో అంకెల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్న నేపథ్యంలో వాటిని సవరించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిసింది. దీంతో అధికారులు ఈవిషయంపై దృష్టి సారించారు. గతంలో 13 జిల్లాలు ఉన్న సమయంలో అధికారులు కొంత సరిపోయారు. 26 జిల్లాలకు పెంచడంతో దానికి తగిన విధంగా ఐఎఎస్ అధికారుల కేటాయింపు చేయించుకోవడంలో డైరెక్టర్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ విభాగానికి విన్నవించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. దీంతో సమస్య జఠిలం అయింది. డైరెక్టర్లు, కమిషనర్లుగా ఉన్న అధికారులను కలెక్టర్లుగా బదిలీలు చేయడంతో విభాగాల హెడ్ల సమస్య ఏర్పడింది. దీంతో ఒక్కో అధికారికి రెండు మూడు విభాగాలు అప్పగించాల్సి వస్తోంది. ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారులు కూడా ఒకటికి మించి మూడు డిపార్టుమెంట్లు పర్యవేక్షణ చేయాల్సి వస్తోంది. కమిషనర్ల సంగతైతే చెప్పనవసరం లేదు. ఉదయం ఒక డిపార్టుమెంటు, సాయంత్రం మరో డిపార్టుమెంటు సమీక్షలకు హాజరవడంతోనే సరిపోతోంది.

హెల్త్ సెక్రటరీలను వైద్య శాఖకు బదలాయించాలి

- కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి – కర్నూలు కలెక్టరేట్

హెల్త్ సెక్రటరీలను వైద్య ఆరోగ్య శాఖకు బదలాయించాలని యునైటెడ్ విలేజ్, వార్డ్ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ గ్రామ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంధ్యారాణి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు. యునైటెడ్ విలేజ్, వార్డ్ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షులు మహేశ్వరి అధ్యక్షత వహించారు. ఎండి అంజిబాబు మాట్లాడుతూ.. సీనియార్టీ లిస్టును తయారు చేసి ఎంఎహెచ్ఎ(ఎఫ్)లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ నుండి మినహాయింపులు ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 152 ప్రకారం మెటర్నిటీ లీవును డెలివరీ తేదీ నుండి కాకుండా వారు అప్లై చేసిన తేదీ నుండి మంజూరు చేయాలని కోరారు. యూనిఫామ్ అలవెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్‌ఓకు, డిఎంహెచ్ఒకు వినతి పత్రాలు అందజేశారు.

సాగునీటి కోసం నేటి నుంచి బస్సుయాత్ర

- హెచ్ఎల్‌సి ఆధునీకరణతోనే సాగునీటి వినియోగం సాధ్యం
- బస్సుయాత్రలో సాగునీటి సమస్యలను ప్రజల దృష్టికి తెస్తాం
- 21న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

బస్సుయాత్ర రూట్‌మ్యాప్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి– అనంతపురం కలెక్టరేట్

సాగునీటి కోసం బస్సుయాత్రకు సిపిఎం శ్రీకారం చుట్టింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సాగునీటి కాలువలను పరిశీలిస్తూ మంగళవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకు ఈ యాత్ర సాగనుంది. బస్సుయాత్రలో గుర్తించిన సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ఈ నెల 21వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మహాధర్నా జరగనుంది. రైతు, ప్రజాసంక్షేమం కాంక్షిస్తూ చేపట్టిన ఈ బస్సుయాత్రను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ కోరారు. సోమవారం స్థానిక గణేనాయక్ భవన్‌లో బస్సుయాత్ర రూట్‌మ్యాప్ పోస్టర్లను విడుదల చేశారు. బస్సుయాత్ర మంగళ వారం ఉదయం బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామం హెచ్ఎల్సీ 105వ కిలోమీటర్ నుంచి ప్రారంభం అయ్యి జిల్లాలో చివరి ఆయకట్టు ప్రాంతం తాడిపత్రి తాలుకా వరకు కొనసాగుతుంద న్నారు. బస్సుయాత్ర అనంతరం 21న కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

హెచ్ఎల్‌సిని ఆధునీకరించాలి : రాంభూపాల్

ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలంటే హెచ్ఎల్‌సిని ఆధునీకరించడమే ఏకైక మార్గమని, ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. తుంగభద్ర, శ్రీశైలం డ్యామ్‌లు నిండి పొంగి పొర్లుతున్నా జిల్లాకు రావాల్సిన నీరు రాకపోవడం దారుణమన్నారు. అనంతపురం జిల్లా వారసత్వ సంపదగా చెరువులు, కుంటలు ఉన్నాయని, వీటిన్నింటినీ నింపితే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. నీటి పారుదల కాలువలతో గ్రావిటీ ద్వారా చెరువులు, కుంటలను అనుసంధానం చేయాలనే రైతుల కోర్కెలను పాలకులు అమలు చేయకపోవడం విచారకరం అన్నారు. టిడిపి, కూటమి నాయకులు ఎన్నికల ముందు జిల్లా పర్యటనల్లో హెచ్ఎల్‌సి ఆధునీకరణ చేస్తామని వాగ్దానాలు చేశారన్నారు. అధికారం చేపట్టి 100 రోజులు పూర్తి అయినప్పటికీ హెచ్ఎల్‌సి ఆధునీకరణపై ప్రకటన చేయలేదన్నారు. గతనెలలో ఐఎబి సమావేశంలో లక్ష ఎకరాలకు సాగునీటిని అందిస్తామని అధికారికంగా ప్రకటించారని, వస్తున్న నీరు చూస్తే 40 వేల ఎకరాలకు మాత్రమే వచ్చే అవకాశం కన్పిస్తోందన్నారు.

హెచ్ఎల్‌సి ఆధునీకరణ చేయకపోవడంతో హంద్రీనీవా కాలువ సామర్థ్యానికి తగ్గట్టుగా నీళ్లు తెచ్చుకోలేక పోతున్నామని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం కాలువ ఆధునీకరణ ఎప్పుడు చేపడతారో తెలపాలన్నారు. శ్రీశైలంలో డ్యాం పూర్తిగా నిండి మూడు సార్లు గేట్లు ఎత్తారన్నారు. పూర్తి సామర్థ్యంతో డ్యాం నిండి ఉన్నా బ్యాక్ వాటర్ హంద్రీనీవా ద్వారా తెచ్చుకోవాల్సిన నీటిని తెచ్చుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డ్యాం నుంచి లిఫ్ట్ ద్వారా నీటిని తీసుకురావాల్సి ఉందన్నారు. ఇందుకు సంబంధించి విద్యుత్ బిల్లులు ఇవ్వాల్సి వస్తుందన్న నెపంతో పాలకులు జిల్లాను ఎండబెడుతున్నారన్నారు. తుంగభద్రలో నీరు ఉన్నప్పటికీ హెచ్ఎల్‌సి ఆధునీకరణ చేయనందున, శ్రీశైలంలో డ్యాంలో నీరున్నా విద్యుత్ బిల్లులు కట్టలేనందు నీరు తీసుకురాలేని పరిస్థితి ఉందన్నారు. బస్సుయాత్రలో వీటన్నింటినీ ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్రకుమార్, వి.సావిత్రి పాల్గొన్నారు.

అల్పపీడనం పట్ల అప్రమత్తంగా ఉన్నాం

- రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి – విశాఖ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె అనంతరం మీడియాతో కాసేపు మాట్లాడారు. ఇప్పటికే అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడామని, ఎలాంటి ప్రమాదమూ జరగకుండా ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసి ఉంచామని తెలిపారు. తుపాను వల్ల ఏయే ప్రాంతాలు ప్రమాదానికి గురయ్యే అవకాశముందో ముందుగా గుర్తించి రక్షణ బృందాలను అక్కడకు పంపిస్తామని తెలిపారు. తుపాను షెల్టర్లను సిద్ధం చేస్తున్నామ న్నారు. ఇప్పటికే కర్నూలు, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం ప్రాంతాలను అప్రమత్తం చేశామని, ప్రతి మండలంలోనూ, జిల్లా కేంద్రంలోనూ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. గంట గంటకూ ఎంత వర్షపాతం నమోదవుతుందో పర్యవేక్షించి ముందస్తు చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. ఇప్పటికే సెలవులో ఉన్న అధికారులను సైతం విధుల్లోకి తీసుకుంటున్నామని, అత్యాధునిక టెక్నాలజీతోపాటు డ్రోన్లను కూడా వినియోగానికి సిద్ధం చేశామని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసిన ఇపిడిసిఎల్

భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి ఇమ్మడి పృథ్వీతేజ్ సంస్థ పరిధిలోని 11 జిల్లాల అధికారులను అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలతో పాటు కోనసీమ, కాకినాడ, ఏలూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ముందస్తు ఏర్పాట్లు చేసినట్టు సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయాలూ లేకుండా చూడాలని, అవసరమైన యంత్రాంగం, పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఎస్ఇ, ఇఇలను ఆదేశించారు. తుపాను వల్ల ఏర్పడే విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.
HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవరంగపురం, అహ్మదాబాద్-09.
బ్రాంచి ఆఫీసు: 76-8-10/1, ప్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ముందస్తు అమ్మకపు ప్రకటన

టు: 1. శ్రీ మహాలక్ష్మి జెవెలరీ వర్క్స్, డోర్ నం.8-142, మొరం వెంకట ముత్యం కాంప్లెక్స్, షరఫ్ బజార్, మంగళగిరి, గుంటూరు-522503, ఆం.ప్ర. మరియు: డోర్ నం.94, మంగళగిరి, మంగళగిరి మున్సిపల్ ఏరియా, మంగళగలిరి, గుంటూర్-522503, 2) ఇందనం నాగరాజు, డోర్ నం.11-1227/ఎ, సుందరయ్య నగర్, రెవెన్యూ వార్డు నం.11, మంగళగిరి, గుంటూరు-522503, ఆం.ప్ర., 3) ఇందనం పుష్ప, డోర్ నం.11-1227/ఎ, సుందరయ్య నగర్, రెవెన్యూ వార్డు నం.11, మంగళగిరి, గుంటూరు-522503, ఆం.ప్ర.
డియర్ సర్/మ్యాడం,
విషయం: ముందస్తు అమ్మకపు ప్రకటన
రెఫరెన్స్: శ్రీ మహాలక్ష్మి జెవెలరీ వర్క్స్ పేరున ఖాతా నం.లు 26847143.
1. మీరు హామీచూపిన పై చెప్పిన సదుపాయం పొంది, లోన్ ఖాతా నం.26847143 పరిధిలో మీరు ఒక రుణ సదుపాయం పొందియున్నారు. మీరు ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్ తాకట్టుపెట్టినవి ఇందు దిగువ ప్రత్యేకంగా వివరించబడినవి.
రికార్డుల ప్రకారం, రుణానికి సంబంధించిన వడ్డీ వాయిదాలు & అసలు ను చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందారు మరియు మీ రుణ ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మీరు తదుపరి జాగ్రత్త వహించవలసింది ఏమనగా, దానినునసరించి చెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర వ్యయాలుతో 12.09.2023 నాటికి రూ.21,76,551/- లు (రూపాయలు ఇరువై ఒక లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల యాభై ఒకటి మాత్రమే)ల కొరకు చెల్లించవలసిందిగా కోరుతూ సెక్షన్ 13(2) క్రింద మిమ్ములను 16.09.2023 న డిమాండ్ నోటీసు జారీచేశాము.
అయితే, పై సదరు నోటీసుకు మీరు స్పందించక, అవసరమైన పంచనామా& పరిశోధన డ్రాయింగ్ ద్వారా తేది: 13.12.2023 నాటి స్వాధీనతా ప్రకటన ఆధారంగా పై చెప్పిన ఆస్తిని లాంఛనప్రాయ స్వాధీనంచేసుకున్నాము మరియు 10.10.2024న ఆస్తిని భౌతిక స్వాధీనంచేసుకున్నాము.
2. సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 సబ్-రూల్ (5)&(6)తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4)(ఎ) క్రింద పేరు పేర్కొన్న ఆస్తిని స్వాధీనంచేసుకున్నామని మీరు తదుపరి జాగ్రత వహించండి, పేరు చూపిన ఆస్తిని ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకానికి ముందుకుసాగుతాము:
3. మీ రుణ ఖాతా పై మీ మిగతా పూర్తి బకాయి 14.10.2024 నాటికి రూ.28,25,380/-గా దయచేసి గమనించండి మరియు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల్లోగా రూ.28,25,380/-లను చెల్లించవలసిందిగా మిమ్ములందరినీ కోరబడుచున్నది, విఫలం చెందిన పేరుగల ఏదైతే స్థిరాస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుంది.
4. సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8) తో చదువబడే ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5)&(6) క్రింద దీనిని దయచేసి నోటీసుగా భావించగలరు, ఏదైతే అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో మీ రుణ ఖాతా పై మిగతా మొత్తాలను రికవరీ చేయుల కొరకు తాకట్టుపెట్టిన ఆస్తిని అమ్మకానికి పెట్టబడుతుంది, ఏదైతే దయచేసి గమనించగలరు.
సెక్యూరిటీస్-1 యొక్క షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రీ, రెవెన్యూ వార్డు నం.11, సుంధరయ్య నగర్, డోర్ నం.94, కొత్త డోర్ నం.11-1227ఎ గలదానిలో ఏసిసి షెడ్‌తోపాటు 147చ.గ.లు (123.48చ.మీ.) విస్తీర్ణపు సైటు. సరిహద్దులు: 440చ.అ.ల ఏసిసి షెడ్‌లోగత 05 సం॥లంలో నిర్మించిన మరియు 147చ.గ.లు లేదా 123.48చ.మీ.ల విస్తీర్ణపు సైటు యొక్క నాలుగు సరిహద్దులకుగాను, ఉత్తరం: సయ్యద్ మస్తాన్ బీ ఆస్తి, దక్షిణం: జొన్నద్దుల శేషారత్నం ఆస్తి, తూర్పు: ఇటికల కనకయ్య ఆస్తి, పడమర: బజార్.
తేది: 15.10.2024
ప్రదేశం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

షెడ్యూల్-ఎ-3 : గుంటూరు సిటీ, పొన్నూరు రోడ్, నారా చంద్రబాబు నాయుడు కాలనీ చివర, సమీప మున్సిపల్ డోర్ నెం.2667, ఫ్లాట్ నెం.52, గుంటూరు గ్రామ డి.నెం.1205 వద్ద 160.00 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ భూమి (వ్యవసాయేతర) యావత్తు ఆస్తి **శ్రీ దేవనబోయిన శ్యామ్ కళ్యాణ్** గారి పేరున ఉన్నది. **హద్దులు : ఆస్తి హద్దులు : తూర్పు :** 30 అ॥ల వెడల్పు రోడ్, **దక్షిణం :** కావూరు యాదగిరి లక్ష్మి గారికి చెందిన ఫ్లాట్ నెం.53, **పడమర :** మంత్రి బంగారయ్య గారి భూమి, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.51.

షెడ్యూల్-ఎ-4 : గుంటూరు జిల్లా, తాడికొండ గ్రామం మరియు మండలం, తాడికొండ నుండి నిడమర్రు రోడ్, తాడికొండ గ్రామ డి.నెం.1079/సి2, 1079/ఎఫ్ వద్ద 5324.00 చ॥గ॥ల (రోడ్ కోసం 1077.35 చ॥గ॥లు తగ్గించారు మరియు నెట్ ఏరియా 4246.65 చ॥గ॥లు) విస్తీర్ణం గల నివాస భూమి (వ్యవసాయేతర) యావత్తు ఆస్తి **శ్రీ తటవర్తి వెంకట చైతన్య & శ్రీ తటవర్తి వెంకట చెన్న సురేష్ కృష్ణ** గార్ల పేరున ఉన్నది. **హద్దులు : ఆస్తి హద్దులు : ఐటమ్ నెం.1 (విస్తీర్ణం : ఎకరా.0.89 సెంట్లు) : తూర్పు :** భూమి కొంతమేర మరియు యర్రమనేని కామేశ్వరరావు గారి 2వ ఐటమ్ భూమి కొంతమేర, **దక్షిణం :** సర్కారు డొంక, **పడమర :** గోరిపర్తి వెంకట రామారావు మరియు హేమలత గార్ల భూమి, **ఉత్తరం :** రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి గారి భూమి.

ఐటమ్ నెం.2 (విస్తీర్ణం : ఎకరా.0.21 సెంట్లు) : తూర్పు : గోరిపర్తి వెంకట రామారావు & దేవనబోయిన హేమలత గార్ల భూమి, **దక్షిణం :** యర్రమనేని కామేశ్వరరావు గారి భూమి, **పడమర :** ఐటమ్ నెం.1, **ఉత్తరం :** యర్రమనేని కామేశ్వరరావు గారి భూమి.

షెడ్యూల్-ఎ-5 : గుంటూరు, రైల్‌పేట, 2వ క్రాస్ కార్నర్, 2వ లైను, కొత్త అసెస్‌మెంట్ నెం.55248, పాత అసెస్‌మెంట్ నెం.14468/డి, కొత్త వార్డు నెం.6. పాత వార్డు నెం.4, డోర్ నెం.46-1-178, బ్లాక్ నెం.3, టి.ఎస్.నెం.197 వద్ద 160.00 చ॥గ॥ల(1440.00 చ॥అ॥లు) విస్తీర్ణం గల కమర్షియల్ భూమి మరియు భవనం యావత్తు ఆస్తి **శ్రీమతి తటవర్తి వెంకట సుశీల** గారి పేరున ఉన్నది. **హద్దులు : ఆస్తి హద్దులు : తూర్పు :** గుండిమేడ రామారావు గారి స్థలం-30'00" **దక్షిణం :** మున్సిపల్ రోడ్-48'00" **పడమర :** మున్సిపల్ రోడ్-30'00" **ఉత్తరం :** చిట్టా బోగేశ్వరరావు గారి స్థలం-48'00".

షెడ్యూల్-ఎ-6 : గుంటూరు, పాత పట్టాభిపురం, 2వ లైను, కొత్త మున్సిపల్ డోర్ నెం.11-2-56, డోర్ నెం.3-14-94, అసెస్‌మెంట్ నెం.147217, కొత్త మున్సిపల్ వార్డు నెం.3, వార్డు నెం.4, నల్లపాడు డి.నెం.లు.55/A , 55/B1/A, 55/B2, 55/B3A, 55/B3B, 56/1B, 56/C, 56/1D,56/1E,56/2,57/A1, 57/B2,58/A2, బాలాజి ఎన్‌క్లేవ్ నందలి మొత్తము 500.00 చ॥గ॥లలో 57.74 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో మూడవ అంతస్తు నందుగల నివాస ఫ్లాట్ (ఫ్లాట్ నెం.402) యావత్తు ఆస్తి **శ్రీమతి తటవర్తి వెంకట సుశీల** గారి పేరున ఉన్నది. **హద్దులు : స్థలం హద్దులు : తూర్పు :** బి-51, **దక్షిణం :** 40 అ॥ల వెడల్పు రోడ్, **పడమర :** బి1-49, **ఉత్తరం :** బి1-27. **ఫ్లాట్ హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఉమ్మడి వరండా, మెట్లు మరియు లిఫ్టు. **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

ప్రదేశం : గుంటూరు
తేది : 10.10.2024

సం/- అధీకృత అధికారి
ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

విజయవాడలో డైపోల్ ప్రధాన కార్యాలయం ఏర్పాటు

- హైదరాబాద్, బెంగళూరులో ఇన్నోవేషన్ ల్యాబ్స్

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

అస్ట్రేలియాలో 12 ఏళ్లుగా ఐటి, కమ్యూనికేషన్స్, బ్రాడ్ కాస్టింగ్ రంగంలో సేవలందిస్తున్న డైపోల్ గ్రూపు భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించినట్లు ప్రకటించింది. ప్రధానంగా దక్షిణాదిలో తన కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ప్రధాన కార్యాలయం ఏర్పాటు, ఉపాధి కల్పనపై దృష్టి సారించినట్లు తెలిపింది. విజయవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహన్ రావు ప్రారంభించారు. మరోవైపు హైదరాబాద్, బెంగళూరులో తన ఇన్నోవేషన్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలు గణనీయమైన ఉపాధిని సృష్టించడానికి ఉపయోగపడేలా ఏర్పాటు చేస్తున్నామని ఆ సంస్థ వ్యవస్థాపకులు, డైరెక్టర్ రవి నెక్కలపూడి, ఎండి సాగర్ చాప్కే తెలిపారు. రాబోయే 3-5 సంవత్సరాలలో, డిపోల్ గ్రూప్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దాదాపు 500ల మందికి పైగా అత్యంత నైపుణ్యం కలిగిన ఐటి నిపుణులకు ఉపాధి, స్థానిక ఉద్యోగ కల్పన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్‌తో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎదురులేని టీమిండియా

- రేపటినుంచి న్యూజిలాండ్‌తో తొలి టెస్ట్

బెంగళూరు: మూడు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి టెస్ట్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఈ టెస్ట్ జరగనుంది. ఇంతకుముందు రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ ఆ సిరీస్‌ను 0-1తో చేజిక్కించుకొంది. వాంఖడే వేదికగా డిసెంబర్ 2021లో జరిగిన రెండోటెస్ట్‌లో టీమిండియా ఏకంగా 372పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇరుజట్ల ఇప్పటివరకు 62టెస్టులు జరిగాయి. ఇందులో భారత్ 22, న్యూజిలాండ్ 13టెస్టుల్లో గెలిచిన రికార్డు భారత్‌కు ఉంది.

అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లు...

ఆటగాడు	మ్యా	చే.ప.	యావరేజ్	అ.స్కోర్	50/100
రాహుల్ ద్రావిడ్	15	1659	63.80	222	6/6
టెండూల్కర్	24	1595	46.91	217	8/4
మెక్ కల్లామ్	10	1224	68.00	302	2/4

అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు...

ఆటగాడు	మ్యా	వికెట్లు	యావరేజ్	బె.బౌ.	స్ట్ర.రే
అశ్విన్	9	66	15.43	7/59	35.71
హ్యాడ్లీ	14	65	22.96	7/23	47.78
బిషన్‌సింగ్ బేడీ	12	57	19.14	6/14	68.12

ఇండియాను ఓడించడం కష్టమే: న్యూజిలాండ్ కోచ్

టీమిండియాను స్వదేశంలో ఓడించడం పెను సవాలుతో కూడుకున్నదని న్యూజిలాండ్ కోచ్ హెడ్‌కోచ్ గ్యారీ స్టెడ్ అభిప్రాయపడ్డాడు. అలాగే టీమిండియా బెంచ్ పటిష్టంగా ఉందని.. గాయాల వల్ల ఆ జట్టుకు ఎలాంటి ఇబ్బందీ ఉండదని, కీలక ఆటగాళ్లు లేకపోయినా ప్రత్యర్థి జట్టుకు గట్టి సవాలు విసరగల సత్తా రోహిత్ సేనకు ఉందని ప్రశంసించాడు. ముఖ్యంగా టెస్టుల్లో భారత్‌కు ఎన్నో అత్యుత్తమ ఆప్షన్లు ఉండటం సానుకూల అంశమని పేర్కొన్నాడు. అలాగే తమకు భారత్‌లో ఇక్కడ కఠిన సవాలు ఎదురుకాబోతోంది. అయితే, అత్యుత్తమ ఆట తీరుతో దానిని మేము అధిగమిస్తాం. ఉత్తమ తుదిజట్టుతో బరిలోకి దిగి అనుకున్న ఫలితాలు రాబడతాము. వైఫల్యాలు దాటుకుని.. గొప్పగా ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నాము అని గ్యారీ స్టెడ్ పేర్కొన్నాడు. కాగా టీమిండియా ఇటీవల బంగ్లాదేశ్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి జోరు మీద ఉండగా.. న్యూజిలాండ్ మాత్రం శ్రీలంక చేతిలో 2-0తో వైట్‌వాష్‌కు గురైంది.

టెస్ట్ సిరీస్...

అక్టోబర్ 16-20 : తొలిటెస్ట్ (బెంగళూరు)
అక్టోబర్ 24-28 : రెండోటెస్ట్(పూణే)
నవంబర్ 1-5 : మూడోటెస్ట్(ముంబయి)

ప్రజాశక్తి
www.prajasakti.com

ఆహారంలోనూ వివక్షే..

జైళ్లలో దళితుల భయానక పరిస్థితి

జైలులో ఇతర ఖైదీలకు దూరంగా కూర్చున్న దళితులు (ఫైల్)

మీరట్/డెహ్రాడూన్ : కులం ఆధారంగా పని కేటాయింపు మాత్రమే కాదు ఆహారం అందించే విషయంలోనూ వివక్ష చూపుతున్నారని ఖైదీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళిత ఖైదీలుగా జైళ్లలో తాము ఎదుర్కొన్న భయంకరమైన, దిగ్భ్రాంతికరమైన విషయాలను వివరించారు. "ఒక ఖైదీ జైలులోకి అడుగుపెట్టిన క్షణంలోనే కుల వివక్ష మొదలవుతుంది. ఇది వాస్తవం. చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది" అని దళిత కార్యకర్త దౌలత్ కున్వర్ వెల్లడించారు. కున్వర్ పలుమార్లు జైలు పాలయ్యారు. గతంలో జైలుకి వెళ్లిన ప్రతిసారీ.. ఇదే కథ పునరావృతమయ్యేదని చెప్పారు. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ జైళ్లలో గడిపిన విచారణలో ఉన్న ఖైదీలు కూడా తాము ఎదుర్కొన్న వివక్షను వెల్లడించారు.

"ఖైదీలు జైలులోకి అడుగుపెట్టగానే అధికారులు మొదట కులాన్ని గురించి ప్రశ్నిస్తారు. తర్వాత ఇతర వ్యక్తిగత వివరాలతోపాటు నమోదు చేస్తారు. కులానికి సంబంధించిన సమాచారం మొత్తం జైలు అంతటా తెలియజేస్తారు. దాని ఆధారంగానే పని కేటాయిస్తారు. దళితులకు శుభ్రం చేయడం, ఊడ్వడం వంటి పనులను అప్పగిస్తారు. ఒకవేళ ఎవరైనా తిరస్కరిస్తే.. జైలు యంత్రాంగం ఆదేశాల మేరకు ఇతర ఖైదీలు అతనిని తీవ్రంగా కొడతారు" అని కున్వర్ పేర్కొన్నారు.

హాపూర్ నివాసి ఇందర్ పాల్ (43) తాను ఎదుర్కొన్న దారుణమైన ఘటనను వివరించారు. నేను జైలులో 67 రోజులు ఉన్నాను. కానీ 67 సంవత్సరాలుగా ఉన్నట్లు అనిపించింది. తమ జీవితాల్లో ఎన్నడూ చేయని తక్కువ స్థాయి పనులను ఖైదీలతో ఏవిధంగా చేయిస్తారో చూశాను. మేమంతా నేరస్తులమే అయినా కొందరిని ఉన్నతంగా చూస్తారు. రెండు వారాల పాటు నన్ను ఊడవమని చెప్పారు. అనారోగ్యానికి గురై పనిచేయలేనప్పుడు మరుగుదొడ్లు శుభ్రం చేయాలని చెప్పారు. బ్రష్ లేకుండా క్లాత్ లేదా ఒట్టి చేతులతో శుభ్రం చేయాలని చెప్పారని" అన్నారు.

తిండి విషయంలోనూ వివక్షే

కేవలం పనిలోనే కాకుండా ఆహారం విషయంలోనూ వివక్షత ఉండేది. అక్రమ ఆయుధాలను కలిగి ఉన్నందుకు ఏడు రోజులు ఉత్తరప్రదేశ్ జైలులో గడిపిన మోను కశ్యప్ (23) మాట్లాడుతూ.. తక్కువ కులాలకు చెందిన ఖైదీలకు ఆహారం పరిమితంగా ఇచ్చేవారు. మరికొందరు స్వేచ్ఛగా తినేవారని అన్నారు. లేకుంటే బెదిరింపులు లేదా కొట్టడం వంటి ఫిర్యాదులు వచ్చేవి. దళిత ఖైదీలు ఆహారం కోసం ప్రత్యేక క్యూలైన్‌లో ఉండాలని యుపి జైలులో అధికారులు తరచూ చెప్పేవారని రామ్ బహదూర్ అనే మరో ఖైదీ పేర్కొన్నారు. మిగిలిపోయిన ఆహారం ఇచ్చే జంతువుల్లా భావించేవారని అన్నారు.

అట్టడుగు వర్గాలను లక్ష్యంగా చేసుకుని కుల ఆధారిత కార్మిక విభజనను బలపరిచే దేశవ్యాప్తంగా జైలు మాన్యువల్స్‌లోని "వలస పాలన కాలం" నాటి నిబంధనలను తక్షణమే సవరించాలని ఈ నెల 3వ తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పుతో జైళ్ల విధానాలలో మార్పులు వస్తాయని దళితులు ఆశిస్తున్నారు.

సుప్రీంకోర్టు తీర్పు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న న్యాయానికి సంకేతమని యుపి డిజిపి ప్రశాంత్‌కుమార్ పేర్కొన్నారు. 'భారత జైళ్లలో ఖైదీల గౌరవాన్ని పునరుద్ధరించడానికి ఇది ఒక సాహసోపేతమైన ముందడుగు. శతాబ్దాలుగా వృత్తి, కులం మిళితమై.. మొత్తం సమాజంపై అణచివేత, అవమానకర జీవితాల్లోకి తోసేసిందని' అన్నారు. ఆర్టికల్ 21తో అనుసంధానమైన ఈ తీర్పు సమానత్వాన్ని పెంపొందించే సంస్కరణలను కోరుతూ.. జైళ్లలో కులం ఆధారిత ఖైదీల గొలుసులను అంతం చేయాలని పిలుపునిచ్చిందని ఆయన పేర్కొన్నారు.

సామాజిక కార్యకర్తల ప్రశంసలు

ఈ తీర్పుపై పలువురు సామాజిక కార్యకర్తలు ప్రశంసలు కురిపించారు. జైలు మాన్యువల్‌లను మార్చడం ప్రారంభం మాత్రమేనని దళిత ఉద్యమకారుడు, మీరట్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సతీష్ ప్రకాష్ పేర్కొన్నారు. అసలు సమస్య మనస్తత్వం. కుల ఆధిపత్య సమాజంలో జైలులోపలా, బయటా ఆధిపత్యం కొనసాగుతోంది. సామాజిక స్పృహ అవసరమని ప్రకాష్ పేర్కొన్నారు. జైలు వార్డెన్ల మాన్యువల్‌లో దళితులు అంటే ఊడ్వడం, శుభ్రం చేయడం వారి వంశపారంపర్య వృత్తులుగా పరిగణిస్తారని న్యాయవాది, ఎన్‌సిఆర్‌కి చెందిన దళిత కార్యకర్త కిషోర్ కుమార్ పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల బాధ్యతను మరింత పెంచిందని బులంద్‌షహర్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, అదనపు జిల్లా న్యాయమూర్తి షెహజాద్ అలీ పేర్కొన్నారు. ఫిర్యాదులను పరిష్కరించేందుకు తరచుగా జైళ్లను సందర్శిస్తున్నామని అన్నారు. తీర్పు ఉల్లంఘించిన వారిపై తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రేపు ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం

శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో ప్రభుత్వం బుధవారం ప్రమాణస్వీకారం చేయనుంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఒమర్ అబ్దుల్లాకు గవర్నరు మనోజ్ సిన్హా ఆహ్వానించడంతో ప్రమాణ స్వీకారోత్సవానికి ముహూర్తం నిర్ణయించారు. సిఎంతో సహా పదిమంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గత వారం జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఎన్నికైన సంగతి తెలిసిందే. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు వీలుగా గత అయిదేళ్లుగా జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న రాష్ట్రపతి పాలన ఎత్తివేశారు. 2019 ఆగస్టులో జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసి, రాష్ట్ర హోదాను తొలగించి కేంద్ర పాలిత ప్రాంతంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దిగజార్చింది.రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కించుకోవాలని బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా అక్కడి ప్రజలు ఆ పార్టీని నిర్ద్వంద్వంగా తిరస్కరించారు.

సమాఖ్య సూత్రాలకు దెబ్బ

- రాష్ట్రాల హక్కులను ఉల్లంఘిస్తుంది
- వక్ఫ్ సవరణ బిల్లు కేంద్రం ఉపసంహరించుకోవాలి
- కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

తిరువనంతపురం : వివాదాస్పద 2024 వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. వక్ఫ్, హజ్ తీర్థయాత్ర, క్రీడల మంత్రి వి అబ్దురహిమాన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంలో పొందుపరచబడిన సమాఖ్య సూత్రాలను దెబ్బతీస్తుందని తీర్మానం పేర్కొన్నది. అలాగే, వక్ఫ్ విషయాలకు సంబంధించి రాష్ట్ర హక్కులను ఉల్లంఘిస్తుందనీ, వక్ఫ్ ఆస్తులను పర్యవేక్షించే బాధ్యత కలిగిన వక్ఫ్ బోర్డులు, ట్రిబ్యునల్‌ల అధికారాన్ని తీవ్రంగా బలహీనపరుస్తుందని అబ్దురహిమాన్ అన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంలో పేర్కొన్న లౌకిక సూత్రాలను ఉల్లంఘించటమే కాకుండా ఎన్నికైన ప్రతినిధుల స్థానంలో నామినేటెడ్ సభ్యులు, నామినేటెడ్ చైర్మన్‌ను నియమించటం ద్వారా ప్రజాస్వామ్య విలువలకు ముప్పు కలిగిస్తుందని ఆయన తెలిపారు. విశ్వాస స్వేచ్ఛ, లౌకికవాదం, ఫెడరలిజం, ప్రజాస్వామ్య సూత్రాలతో సహా ప్రాథమిక హక్కులపై రాజీ పడకూడదని మంత్రి ఉద్ఘాటించారు. రాజ్యాంగ పునాదికే విరుద్ధమైన నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయనీ, కేంద్రం దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ తీర్మానానికి ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) మద్దతు లభించింది.

మోడీ ప్రభుత్వమే కారణం

- సాయిబాబా మృతిపై ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ : హక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా మృతికి కేంద్రంలోని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఇది సహజ మరణం కాదు, సర్కారీ హత్య అని కాంగ్రెస్, సమాజ్‌వాది, ఆర్జేడి,సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) తదితర పార్టీలు పేర్కొన్నాయి. ఆయనను నిరంకుశ మోడీ సర్కార్ చంపేసింది. మనమంతా మౌనంగా ఉండిపోయాము' అని కాంగ్రెస్‌కు చెందిన లోక్‌సభ సభ్యుడు కార్తి చిదంబరం వ్యాఖ్యానించారు. నిరంకుశ విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉన్నదని సాయిబాబా ఈ సమాజానికి బోధించారని ఆర్‌జెడి ఎంపీ మనోజ్ కె.ఝా చెప్పారు. రాజ్యహింసకు సాయిబాబా బలయ్యారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ తెలిపారు.

న్యాయం కోసం పోరాడిన యోధుడు :సిపిఎం

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) కేంద్ర కమిటీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చాలా కాలం పాటు బెయిల్ నిరాకరించడం వల్లే సాయిబాబా ఆరోగ్యం దెబ్బతిన్నదని పేర్కొంది. తీవ్రమైన వైకల్యాలున్న వ్యక్తికి అత్యవసరమైన వైద్య చికిత్సను తిరస్కరించారని తెలిపింది. ఆయన మతికి మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొంది. న్యాయం కోసం పోరాడటానికి ఆయన జీవితాన్ని అంకితమిచ్చారని, హింసను ధైర్యంగా ఎదుర్కొన్నారని కొనియాడింది. న్యాయం కోసం పోరాడిన ఆ వీర యోధుడికి నివాళులర్పించింది. ఆయన భార్య వసంత, కుమార్తె మంజీరలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

వ్యవస్థీకృత హత్య: డి రాజా

సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా స్పందిస్తూ, ప్రొఫెసర్ సాయిబాబాకు ప్రాథమిక మానవ హక్కులు సైతం నిరాకరించబడ్డాయని, కాబట్టి ఆయనది సహజ మరణం కాదు, వ్యవస్థీకృత హత్య అని అన్నారు. ఉపా వంటి క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా పోరాడడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. సిపిఐ (మార్క్సిస్ట్-లెనినిస్ట్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య స్పందిస్తూ ఇది ముమ్మాటికీ సర్కారీ హత్యేనని అన్నారు. సాయిబాబా మరణం ఉపా ఫలితమేనని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. మన క్రిమినల్ న్యాయ వ్యవస్థలోని లొసుగులను సాయిబాబా మరణం బయటపెట్టిందని న్యాయ శాఖ మాజీ మంత్రి అశ్వినీ కుమార్ అన్నారు. ఆ ప్రక్రియే శిక్ష వంటిదని వ్యాఖ్యానించారు. న్యాయ సంస్కరణలు తీసుకొచ్చి, కస్టడీ వేధింపులకు వ్యతిరేకంగా సమగ్ర చట్టం చేయడమే సాయిబాబాకు అర్పించే నిజమైన నివాళి అని చెప్పారు.

ఎయిర్ ఇండియాకు బాంబు బెదిరింపు

ఢిల్లీ : ముంబై నుంచి న్యూయార్క్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు రావడంతో సోమవారం ఢిల్లీకి మళ్లించినట్లు విమానాశ్రయ వర్గాలు తెలిపాయి. న్యూయార్క్ వెళ్లే విమానంలో బాంబు ఉన్నట్టు ఎక్స్‌లో మెసేజ్ వచ్చింది. ఈ సందేశం రాగానే విమానాన్ని ఢిల్లీకి మళ్లించాలని భద్రతా సంస్థలు ఆదేశించాయి. విమానం ప్రస్తుతం ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉంది. విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది భద్రతను నిర్ధారించడానికి అన్ని ప్రామాణిక భద్రతా ప్రోటోకాల్‌లు అనుసరిస్తున్నాయని అధికారి ఉషా రంగనాని తెలిపారు. ఈ క్రమంలో ప్రయాణికులను విమానాశ్రయ టెర్మినల్ బిల్డింగ్‌కు తీసుకెళ్లారు. అక్కడ వివిధ ఏజెన్సీలతో కూడిన బృందం విమానాన్ని స్కాన్ చేసింది.

బాణసంచాపై ఢిల్లీ ప్రభుత్వం నిషేధం

న్యూఢిల్లీ : రానున్న శీతాకాలంలో వాయుకాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చడంపై ఆప్ ప్రభుత్వం నిషేధం విధించింది. దీపావళి నేపథ్యంలో ఆన్‌లైన్ డెలివరీలతో సహా అన్ని రకాల బాణసంచా అమ్మకాలు, నిల్వ, తయారీ, కాల్చడంపై నిషేధం విధిస్తూ ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిషేధం జనవరి 1, 2025 వరకు అమల్లో ఉండనున్నట్లు స్పష్టం చేసింది. దీపావళి నేపథ్యంలో బాణసంచాపై నిషేధం విధించడం వరుసగా ఇది నాలుగోసారి.



తైవాన్ జలసంధిలో చైనా సంయుక్త నావికా విన్యాసాలు

బీజింగ్ : తైవాన్ జలసంధిలో చైనా సంయుక్త నావికా విన్యాసాలు చేపట్టింది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్ఎ) ఈస్టర్న్ థియేటర్ కమాండ్ సైనిక, నావికాదళ, వైమానిక దళ, రాకెట్ బలగాలను తైవాన్ దీవికి పంపింది. జాయింట్ స్వోర్డ్-2024బి అనే కోడ్ నేమ్‌తో ఈ విన్యాసాలు నిర్వహిస్తోంది. తైవాన్ స్వాతంత్ర్య శక్తుల వేర్పాటువాద చర్యలను తీవ్రంగా హెచ్చరిస్తూ వీటిని చేపట్టినట్లు థియేటర్ కమాండ్ ప్రతినిధి సీనియర్ కెప్టెన్ లీ జీ చెప్పారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తైవాన్ దీవికి అన్ని దిశల వైపు నుండి నౌకలు, విమానాలు అత్యంత దగ్గరగా వచ్చాయి. సముద్ర, వైమానిక పోరుకు సంసిద్ధతను తెలియచేసే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడుతూ ఈ విన్యాసాలు చేశారు. థియేటర్ కమాండ్ బలగాల సంయుక్త నిర్వహణా సామర్థ్యాలను పరీక్షించేలా వీటిని రూపొందించినట్లు తెలిపారు. దేశ సార్వభౌమాధికారాన్ని, జాతీయ ఐక్యతను పరిరక్షించుకునే దిశగా ఇది చట్టబద్ధమైన, అవసరమైన ఆపరేషన్ అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల 10న తైవాన్ నేత లాయ్ చింగ్ టీ చేసిన ప్రసంగ నేపథ్యంలో ఈ విన్యాసాలు జరిగాయి. తైవాన్‌కు ప్రాతినిధ్యం వహించే హక్కు చైనాకు లేదని తాము పరస్పరం లొంగి వుండాల్సిన అవసరం లేదని ఆ రోజున ఆయన వ్యాఖ్యానించారు.

సాయిబాబాకు పౌరసమాజం నివాళి

- గాంధీ మెడికల్ కళాశాలకు భౌతికకాయం అప్పగింత
- ప్రజాస్వామ్యానికి తీరనిలోటు : సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు మురళీధరన్
- మృతిపై విచారణకు సుప్రీంకోర్టుకు లేఖ రాస్తా : నారాయణ

భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు, తదితరులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్, మానవ హక్కుల ఉద్యమ నేత జిఎన్ సాయిబాబాకు పౌరసమాజం నివాళులర్పించింది. సాయిబాబా భౌతికదేహాన్ని సోమవారం ఉదయం నిమ్స్ ఆస్పత్రి నుంచి గన్‌పార్క్ వద్దకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి మౌలాలీలోని ఆయన నివాసానికి తరలించారు. అక్కడే సంస్మరణ సభ నిర్వహించారు. సాయిబాబాను కడసారిగా చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా గడ్చిరోలి, ఒడిశా, ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాల నుంచి అభిమానులు తరలివచ్చారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, రైతు సంఘం నాయకులు సాయిబాబాకు జోహార్లు అర్పించారు. అనంతరం సికాంద్రాబాద్ బోయగూడ చౌరస్తా నుంచి గాంధీ ఆస్పత్రి వరకు అంతిమయాత్ర నిర్వహించారు. గాంధీ మెడికల్ కళాశాలకు భౌతికకాయాన్ని అప్పగించారు.

సాయిబాబా మృతి ప్రజాస్వామ్యానికి తీరని లోటని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మురళీధరన్ అన్నారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాయకులతో కలిసి సాయిబాబాకు నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. అట్టడుగు వర్గాల ప్రజల కోసం చివరి వరకు రాజీపడకుండా పోరాడారని కొనియాడారు. ఎన్ఐఎ లాంటి సంస్థలను పావులుగా వాడి హక్కుల ఉద్యమ నేతలపై అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. సాయిబాబాది సహజ మరణం కాదనీ, కేంద్ర ప్రభుత్వ హత్యగా అభివర్ణించారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ... సాయిబాబాను కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి పదేండ్లు జైలులో చిత్ర హింసలకు గురిచేసిందని విమర్శించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ.. సాయిబాబాపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందనీ, ఆయన మృతికి బిజెపి సర్కార్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి సాయిబాబా అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు రామచంద్రమూర్తి, అల్లం నారాయణ, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, మాజీ ఎంపీ మధుయాష్కి, విమలక్క, మాస్టర్‌జీ, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు, తదితరులు సాయిబాబాకు నివాళులర్పించారు. అంతకు ముందు గన్‌పార్కు వద్ద సిపిఐ నేత నారాయణ నివాళులర్పించారు. పదేండ్లు అన్యాయంగా జైల్లో నిర్బంధించారనీ, దోషి ఎవరో తేల్చాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి లేఖ రాస్తానని ఆయన చెప్పారు.

బాబా సిద్ధిఖి హత్య కేసులో పోలీసు కస్టడీకి మూడో నిందితుడు

ముంబయి : బాబా సిద్ధిఖి హత్య కేసులో మూడో నిందితుడు, ప్రధాన కుట్రదారుని సోదరుడైన ప్రవీణ్ లోంకార్‌ను ముంబయిలోని ఎస్ప్లనేడ్ కోర్టులో హాజరుపరచగా, ఈ నెల 21వరకు పోలీసు కస్టడీకి పంపించారు. ప్రవీణ్‌ను ఆయన సోదరుడు శుభమ్ లోంకార్ ఆచూకీ కనిపెట్టడం కోసం బీహార్, యుపి, హర్యానాలకు తీసుకెళ్లాల్సి వుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్ఎన్ వైద్య వాదించారు. పోలీసు కస్టడీకి ఆయనను పంపాల్సిందిగా కోరారు. ఈ కేసులోని ఆరుగురు అనుమానితుల మధ్య గల సంబంధాల గురించి తెలుసుకోవడానికి ప్రవీణ్ చాలా కీలకమని ఆయన పేర్కొన్నారు. కాల్పులు జరిపిన వ్యక్తులకు ఆయుధాలు అందజేసింది శుభమ్ లోంకార్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో ఆయుధ చట్టం కేసులో ఇప్పటికే శుభమ్‌పై కేసు నమోదైంది. ఈ కోణాలన్నింటినీ తెలుసుకోవాలంటే ముందుగా ఆయనను కస్టడీకి అప్పగించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. ఈ హత్యకు తమదే బాధ్యత అని ప్రధాన నిందితుడు, లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు శుభమ్ లోంకార్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. కాల్పులు జరిపిన ముగ్గురిని రిక్రూట్ చేసింది, ఈ మొత్తం కుట్ర వెనుక సూత్రధారి శుభమ్ అని పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేశారు. మరో ముగ్గురు అనుమానితుల కోసం గాలిస్తున్నారు. ఈ నేరంతో తన క్లయింట్‌కు ఎలాంటి సంబంధం లేదని, తనను బలిపశువును చేశారని, అందువల్ల కనీస కస్టడీ ఇవ్వాలని డిఫెన్స్ న్యాయవాది కోర్టును కోరారు.

అసమానతలపై అధ్యయనానికిగాను ముగ్గురికి 'ఆర్థిక' నోబెల్

స్టాక్‌హోమ్ : సంపదలో అసమానతలపై అధ్యయనానికి గాను ముగ్గురికి ఈ ఏడాది ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. టర్కీ-అమెరికన్ డారన్ ఏస్‌మోగ్లూ, ఇద్దరు అమెరికన్లు సిమన్ జాన్సన్, జేమ్స్ రాబిన్‌సన్‌లకు సంయుక్తంగా ఈ అవార్డు ప్రకటించారు. నోబెల్ అవార్డుల పరంపరలో చివరిది అయిన ఆర్థికశాస్త్ర విభాగంలో నోబెల్‌ను ప్రకటించడంతో ఈ అవార్డుల పర్వం ముగిసినట్లైంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబరు10న ఈ అవార్డుల ప్రదానోత్సవం వుంటుంది. నోబెల్ శాంతి బహుమతిని నార్వేలోని ఓస్లో గ్రాండ్ హోటల్‌లో ప్రదానం చేయగా, మిగతా వాటిని స్వీడెన్‌లోని స్టాక్‌హోమ్ సిటీ హాల్‌లో జరిగే కార్యక్రమంలో ప్రదానం చేస్తారు. 2024 ఆర్థిక నోబెల్ బహుమతి గురించి రాయల్ స్వీడిష్ అకాడమీ ఒక ప్రకటన చేస్తూ, దేశ సంక్షేమానికి, శ్రేయస్సుకు సామాజిక సంస్థలు ఎంత కీలకమైనవో ఈ ముగ్గురు ఆర్థికవేత్తలు వివరించారని తెలిపింది. సంస్థలు ఎలా ఏర్పడతాయి. సమాజ శ్రేయస్సును అవి ఎలా ప్రభావితం చేస్తాయి? అన్నదాని గురించి ఈ ముగ్గురు లోతుగా అధ్యయనం చేశారని తెలిపింది. పేలవమైన చట్టపాలన గల సమాజాలు, ప్రజలను దోపిడీ చేసే సంస్థలు ప్రగతిని సాధించలేవని వీరు నిర్ధారించారని వివరించింది. ఏస్‌మోగ్లూ, జాన్సన్ మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పనిచేస్తుండగా, రాబిన్‌సన్ చికాగో యూనివర్శిటీలో పనిచేస్తున్నారు. నోబెల్ సంస్మరణార్థం బ్యాంక్ ఆఫ్ స్వీడన్ 1968 నుండి ఆర్థిక శాస్త్రంలో ఈ బహుమతిని అందజేస్తోంది.

ట్రంప్ గెలిస్తే వచ్చేది మిలిటరీ రాజ్యమే!

వాషింగ్టన్ : తన లక్ష్య సాధన కోసం మిలటరీని ఏ మేరకు ఉపయోగించవచ్చో ఆ పరిమితులు, హద్దులన్నింటినీ డొనాల్డ్ ట్రంప్ తాను మొదటిసారి అధ్యక్షుడిగా వున్న సమయంలోనే పరీక్షించేశారు. ఇక ఇప్పుడు రెండోసారి కూడా ఆయనకు అవకాశం ఇచ్చినట్లైతే, ఇంతకంటే ఎక్కువగా మిలటరీని తన ప్రయోజనాల కోసం వాడుకోవాలని ట్రంప్, ఆయన మిత్రులు భావిస్తున్నారు. అమెరికా గడ్డపై మిలటరీని అత్యంత శక్తివంతమైన సాధనంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారు. విదేశాల్లో వున్న వేలాదిమంది అమెరికన్ సైనికులను వెనక్కి పిలిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. వారినందరినీ శరణార్థుల తరలింపు, దేశంలోని అశాంతిని పారద్రోలడం వంటి దేశీయ ప్రాధాన్యతలకు ఉపయోగించాలని చూస్తున్నారు. తనతో సైద్ధాంతికంగా విభేదించే సైనికాధికారులను ఎలాగైనా వదుల్చుకోవడం గురించి కూడా మాట్లాడుతున్నారు. అమెరికా సమాజంలో మిలటరీ పాత్ర విషయంలో ట్రంప్ దార్శనికత చాలా నాటకీయంగా మారుతోంది. వీనివల్ల దేశ, విదేశాల్లో తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనే ప్రమాదముంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ప్రచారం ముగింపు దశకు చేరుతోంది. శాశ్వత చట్టబద్ధమైన హోదా లేని ఇమ్మిగ్రెంట్లకు వ్యతిరేకంగా కచ్చితంగా చర్య తీసుకుంటానని ఆయన హామీనిచ్చారు. ఎన్నికల రోజున ఆందోళనకారులైన బయట వ్యక్తులు గొడవ చేసే అవకాశాల గురించి ప్రశ్నించగా, అంతకన్నా పెద్ద సమస్య దేశం లోపల వున్నవారితోనే వుందని వ్యాఖ్యానించారు. ఇటీవలి కాలంలో ఆయన ఈ అంశంపై ఎక్కువగా మాట్లాడుతున్నారు.

ఇజ్రాయిల్‌కు అమెరికన్ విధ్వంసక వ్యవస్థ, బలగాలు

వాషింగ్టన్ : అత్యంత అధునాతనమైన క్షిపణి విధ్వంసక వ్యవస్థతో పాటు అమెరికా బలగాలను ఇజ్రాయిల్‌కు పంపుతున్నట్లు అమెరికా ప్రభుత్వం ఆదివారం తెలిపింది. ఇరాన్ క్షిపణుల దాడుల నేపథ్యంలో ఇజ్రాయిల్ వైమానిక రక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికే ఈ అసాధారణ చర్య ఉద్దేశించబడింది. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఇటీవలి మాసాల్లో అమెరికా మిలటరీ కుదుర్చుకున్న విస్తృత సర్దుబాట్లలో భాగంగానే ఈ మోహరింపులని పెంటగన్ ప్రతినిధి మేజర్ జనరల్ పాట్రిక్ రైడర్ చెప్పారు. అమెరికా అందించే వైమానిక రక్షణ వ్యవస్థల్లో కీలకమైన భాగం టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్ సిస్టమ్ (థాడ్). దీనివల్ల ఇప్పటికే అత్యంత పకడ్బందీగా వున్న ఇజ్రాయిల్ క్షిపణ విధ్వంసక రక్షణ వ్యవస్థకు మరింత ఊతమిస్తుంది. 2019లో దక్షిణ ఇజ్రాయిల్‌లో థాడ్‌ను మోహరించినట్లు పెంటగన్ తెలిపింది. అమెరికాలో అతిపెద్ద ఆయుధ తయారీ సంస్థ లాక్‌హీడ్ మార్టన్ ఈ థాడ్ వ్యవస్థను రూపొందించారు. స్వల్ప, మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణులన అడ్డుకోవడానికి, కూల్చివేయడానికి ఈ వ్యవస్థ రూపొందింది.

వణుకుతున్న దక్షిణ కోస్తా

(మొదటి పేజీ తరువాయి)

మండలం ఉప్పుమిల్లి గ్రామానికి చెందిన నందికొండ వీరస్వామి(35) తన రెండు గేదెలను పాకలో కట్టేసేందుకు పశువుల వద్దకు వెళ్లారు. పశువులను కట్టేస్తుండగా అతనికి సమీపంలో పిడుగుపడింది. తీవ్రంగా గాయపడిన వీరస్వామిని యానాం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

తమిళనాడులో...

తమిళనాడులోని కోయంబత్తూరు, మధురై జిల్లాల్లో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తుండటంతో జనజీవనం స్థంభించింది. తాజా హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. మంగళవారం నుండి శుక్రవారం వరకు ఐటి ఉద్యోగులకు ఇంటి నుండి పని విధానం అమలు చేయాలని సూచించింది. మరోవైపు బుధవారం చెన్నైతోపాటు, పరిసర ప్రాంతాల్లోని మరో ఎనిమిది జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

నేటి నుండి షాంఘై కూటమి సదస్సు

చైనా ప్రధానికి స్వాగతం చెబుతున్న పాక్ ప్రధాని, ఇతర ఉన్నతాధికారులు

ఇస్లామాబాద్ : మంగళవారం నాడిక్కడ ప్రారంభం కానున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) సదస్సు కోసం విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలీసు, పారా మిలటరీ బలగాలను మోహరించారు. ఇప్పటికే విదేశీ ప్రతినిధులు ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు. రెండు రోజుల పాటు జరగనున్న 23వ ఎస్‌సిఓ ప్రభుత్వాధినేతల (సిహెచ్‌జి) సమావేశాలకు భారత విదేశాంగ మంత్రి జై శంకర్, చైనా, రష్యా ప్రధానులు హాజరవుతున్నారు. ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, పర్యావరణ రంగాల్లో ప్రస్తుత సహకారంపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి సారించనుంది. సామాజిక, సాంస్కృతిక సంబంధాలు, ఎస్‌సిఓ పనితీరుపైన సదస్సు చర్చించనుంది. సభ్య దేశాల మధ్య సహకారం మరింతగా పెంపొందించుకోవడంతో బాటు ఎస్‌సిఓ బడ్జెట్ పై కూడా కొంత చర్చ జరిగే అవకాశముంది. భారత్ తరపున విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ హాజరుకానున్నారు.

చైనా, రష్యా, బెలారస్, కజకిస్తాన్, కిర్గిజిస్తాన్, తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌ల ప్రధానులు, ఇరాన్ ఉపాధ్యక్షుడు ఈ సదస్సుకు హాజరవుతున్నట్లు పాక్ విదేశాంగ కార్యాలయం తెలిపింది. 76మంది సభ్యులతో రష్యా, 15మంది సభ్యులతో చైనా బృందం, నలుగురు సభ్యులతో భారత్ ప్రతినిధి బృందాలు ఈ సదస్సులో పాల్గొననున్నాయి. ఇరాన్, కిర్గిజిస్తాన్ బృందాలు ఇప్పటికే ఇస్లామాబాద్ చేరుకున్నాయి.

మీకోసం

కమల, నిమ్మ తొక్కలని చిన్న చిన్న ముక్కలుగా చేసి ఎండబెట్టి పొడిచేసి సర్ఫ్‌లో కాని, సున్నిపిండిలో కాని వేస్తే చక్కటి సువాసనతోపాటు మురికి కూడా వదులుతుంది.

జీవన సౌరభం

జీవితమన్నాక కొన్ని తీపి జ్ఞాపకాలుండాలి. అందుకోసం కొంత శ్రమించాలి.

JEEVANA
జీవన the family

మనసును బట్టే 'హాయి'

ఎద్దుల బండి ఉంటే చాలు
ఎదురే లేదని అనుకున్నాం!
రోజులు మారుతూ పోయేకొద్ది
మనసుకు హద్దులు లేవనుకున్నాం!

ఊరు పొరుగున జాతర కోసం
ఆమడ దూరం నడకనపోయి
'జట్కా బండి'లో ఎక్కిమేము
పచార్లు చేస్తూ పొంగిపోయాం

సైకిలు ఎక్కి సవారీ వస్తే
చుట్టూ చేరి సలాం చేశాం
మోటారు సైకిలు ఊరికి వస్తే
ఊరు వాడ సంబురపడ్డాం

దూరం దూరం జరగండంటూ
నాలుగు సిప్పల బండి వస్తే
ముసలి ముతక పిల్లా పాపా
కథలు కథలుగా చెప్పుకుపోయాం

చికుబుకు రైలు మనుషుల బండి
కూత పెట్టుకొని పరుగులు పెడితే
చూపు మేరకు చేతులు ఊపి
'టాటా' చెప్పి సరదా పడ్డాం

గొల్లుబెట్టుకొని 'గాలోడ'
ఊరి నెత్తిపై గాలిలో వెలితే
పిల్లా జెల్లా చేతులు ఎత్తి
గొల్లుగొల్లున గెంతులు వేశాం

రోజుకు రోజులు గడిచిన కొద్దీ
ఎన్నో కొన్ని దరికి చేరినా..!
ఆశకు అంతూ పొంతే లేదు
మనసులో ఉన్న కోరికలెన్నో!?

దూరం నుండి పొందిన హాయి
చెంతకు వస్తే ఉండదోయి!
చూసిన 'మనసును బట్టే హాయి'
బాల్యమంటే అదేనోయి!

– వినోద్ కుత్తుం,
పలాస, శ్రీకాకుళం జిల్లా,
96343 14502.

నేను గీసిన బొమ్మ

సిహెచ్. శాన్విక,
7వ తరగతి,
అరవింద హైస్కూల్, సిబిఎస్ఇ,
కుంచనపల్లి, మంగళగిరి,
గుంటూరు.



బొమ్మ గీయండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న అంకెలను వరుసగా కలిపితే పక్కన ఉన్న కుక్కపిల్ల బొమ్మ వస్తుంది. ట్రై చేయండి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఈ కన్నీళ్లు.. ఎందరివో..

ఓ ఇంట్లో.. నాన్న లేడని, ఇక రాడని ఆ పిల్లలకి చెప్పలేక తల్లి తల్లడిల్లిపోతోంది. మరొక ఇంట్లో.. నాన్న ఫొటోలో జ్ఞాపకంలా మిగిలిపోయాడు. ఇంకో ఇంట్లో.. నాన్న పేరు గోడలమీద రాసుకుని పిల్లలు సంబరపడిపోతున్నారు. రాజస్థాన్, హర్యానా సరిహద్దు గ్రామం ఘట్మికా గ్రామంలో ఈ దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు ఈ కుటుంబాలన్నీ ఒకేసారి ఇంటిపెద్దను కోల్పోయాయి. ప్రతి ఏడూ గోరక్షక ముఠాలకు ఎందరో ముస్లిం వ్యక్తులు బలౌతున్నారు. ఆ కుటుంబాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులే ఇవే..

ఫిబ్రవరి 15, 2023న జునైద్, నజీర్ కనపడడం లేదని వాళ్ల కుటుంబాలు పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. మరుసటి రోజే హర్యానా, భివానీ జిల్లాలో కారులో సజీవంగా దగ్ధమైన ఇద్దరు ముస్లిం వ్యక్తుల మృతదేహాలను పోలీసులు కనుగొన్నారు. ఆ తరువాత కొన్ని రోజులకు భజరంగ్ దళ్ నేతలు ఈ దాడికి పాల్పడ్డారని తేలడంతో వారిని అరెస్టు చేసి జైలులో వేశారు. శిక్ష పడింది. అయితే ఇంతటితో ఈ కథ ముగియలేదు. ఇక్కడి నుండే అసలు కథ మొదలైంది.

'అవే చివరి మాటలు..'

'నా కూతురు ఏ తప్పు చేసింది. వాళ్లు నా అల్లుడిని మాత్రమే చంపలేదు. నా కూతుర్ని, తన పిల్లలందరినీ జీవచ్ఛావల్లా చేశారు' అని సాజిదా తండ్రి, జునైద్ మామ అక్తర్ నెత్తినోరు బాదుకుంటూ ఏడ్వని రోజు లేదు. సాజిదాకి కూడా జునైద్ వెళ్లిన ఆ రోజు ఇప్పటికీ కళ్ల ముందే కదలాడుతోంది. 'ఆ రోజు ఫిబ్రవరి 14. మేనమామ ఊళ్లో పని ఉందని, జునైద్, నాజిర్ పక్క ఊరికి బయల్దేరారు. అప్పుడు మా రెండేళ్ల కూతురు నాన్నతో వెళ్తానని తెగ మారాం చేసింది. వీధి గుమ్మం వరకు పరుగెత్తింది. ఏడుస్తున్న పాపను భుజానెత్తుకుని తీసుకొచ్చి జునైద్ నాకు అప్పజెప్పాడు. తాను వచ్చేవరకు పాపని జాగ్రత్తగా చూసుకోమని పదే పదే చెప్పాడు. అవే అతని చివరి మాటలని నాకు అప్పుడు తెలియదు' అని సాజిదా ఆ చేదు జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుంది. జునైద్, సాజిదాకి ఆరుగురు సంతానం. జునైద్ మరణించేనాటికి వాళ్ల చిన్న కొడుకు ఏడునెలల వయసువాడు. హత్యకు గురైన జునైద్ మరణానికి పరిహారంగా ప్రభుత్వం చేసిన అరకొర సాయం ఆ పిల్లలు రెండు పూటలా తినడానికి కూడా సరిపోవడం లేదు.

'ముఖం ఎంతలా వెలిగిపోతుందో..'

బిడ్డలను చదివించుకోవాలన్న కోరికతో సాజిదా తన ముగ్గురు పిల్లలను మదర్సాకి పంపించింది. మిగిలిన పిల్లలతో పుట్టింట్లోనే కాలం గడుపుతోంది. 'జునైద్ వెంటపడిన షెఫాకి ఇప్పుడు మూడేళ్లు. తండ్రి గుర్తుకొచ్చినప్పుడల్లా అతని జ్ఞాపకంగా మిగిలిన ఒకే ఒక్క ఫొటోని కళ్లు ఇంత పెద్దవి చేసుకుని మరీ చూస్తుంది. అప్పుడు తన ముఖం ఎంతలా వెలిగిపోతుందో. తను పెద్దదయ్యేసరికి ఆ నాన్న ఫొటోకి మాత్రమే పరిమితమయ్యాడని తెలిస్తే ఆ చిన్ని గుండె ఎలా తట్టుకుంటుందో' అని సాజిదా, తండ్రి లేడన్న నిజం బిడ్డకి ఎలా చెప్పాలో తెలియక తెగ తికమకపడిపోతోంది.

నజీర్ ఇల్లు..

జునైద్ ఇంటికి సమీపానే నజీర్ ఇల్లు ఉంది. అక్కడ దు:ఖం కొండంత నిశ్శబ్దంలా ఆవరించి ఉంది. ఆ ఇంటి పిల్లలు నవ్వడం కూడా మానేశారు. నజీర్ మరణించినప్పటి నుండి అతని భార్య ఫర్మీనా నిద్రలేని రాత్రులనే గడుపుతోంది. 'నిద్రలో ఉలిక్కిపడి లేస్తున్నాను. అప్పుడు ఒళ్లంతా ఒకటే చెమటలు. గుండె వేగం అమాంతం పెరిగిపోతోంది' అని చెబుతున్న ఫర్మీనా ఓ అనాథ. నజీర్ ఆమెని ఇష్టపడి పెళ్లిచేసుకున్నాడు. పిల్లలు లేకపోవడంతో అన్న పిల్లలని దత్తత తీసుకుని సాకుతున్నాడు. కుటుంబానికి అతనే ఆదరువు. ఇప్పుడు అతని మరణం ఆ తల్లీబిడ్డలని రోడ్డున పడేసింది. నజీర్ జ్ఞాపకంగా ఫర్మీనా దగ్గర ఒకే ఒక్క పాస్‌పోర్టు సైజు ఫొటో మాత్రమే మిగిలివుంది. ఆ ఫొటో పట్టుకునే పదే పదే దాని వైపు చూస్తూ, కన్నీరు కారుస్తూ ఫర్మీనా ఈ విషయాలన్నీ చెప్పింది. పక్కనే ఉన్న కూతురు అన్సుమ్, తన చిట్టి చేతుల్తో అమ్మ కళ్లను తుడుస్తూ.. 'నాన్న ఎక్కడికీ వెళ్లలేదు అమ్మా. ఆకాశంలోకి వెళ్లాడు అంతే. నాతో ఒక్కోసారి మాట్లాడుతాడు కూడా!' అని అమాయకంగా అమ్మను ఓదార్చుతోంది.

పిల్లలే అమ్మను చూసుకునే పెద్దలు..

ఘట్మీకాకి 20 కిలోమీటర్ల దూరంలోనే హర్యానా నూహ్ జిల్లా ఉంది. జునైద్, నజీర్ మరణానికి ముందే అంటే 2018 జులై 20న ఆ ప్రాంతంలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. డెయిరీ నిర్వహించే రక్బర్ ఖాన్ పశువులను తోలుకెళ్తుండగా గోరక్షక ముఠా అతన్ని చంపేసింది. భర్త మరణంతో పిల్లల బాధ్యత తీసుకున్న అస్మీనా అనుకోకుండా జరిగిన ఓ ప్రమాదంలో అస్వస్థతకు గురై మంచానికే పరిమితమైంది. ఇప్పుడు ఆ ఇంట్లో పిల్లలే అమ్మను చూసుకునే పెద్దలయ్యారు. 'వాళ్లు నా భర్తని మాత్రమే చంపలేదు. నన్ను, నా పిల్లలను కూడా చంపేశారు. మేమంతా జీవచ్ఛావల్లా జీవిస్తున్నాం' అని అస్మీనా చెబుతోంది. 2023 మే నెలలో అల్వార్ కోర్టులో ఈ కేసు తుది తీర్పు వెలువడింది. రక్బర్‌ఖాన్‌ని చంపిన ఐదుగురులో ఒకరిని విడుదలచేసి, నలుగురికి ఏడేళ్ల శిక్ష వేశారు. 'మా కుటుంబానికి జరిగిన అన్యాయానికి ఈ శిక్ష సరిపోతుందా? ప్రతి రోజూ మేము చస్తూ బతుకుతున్నాం. పెద్ద పిల్లలిద్దరికీ పెళ్లి చేశాం. చిన్న పిల్లలు వాళ్ల నాన్నని అడగని రోజు లేదు. అతను లేడని, తిరిగి రాడని ఎలా చెప్పను. నాన్న పేరుని గోడపై రాసుకుని ఒక పిల్లాడు సంతోషపడుతుంటే. మరొక పిల్లాడు పెట్టెలో ఉన్న ఖాన్ బట్టలు వేసుకుని తెగ మురిసిపోతాడు' అని అస్మీనా భావోద్వేగ గొంతుతో మాట్లాడుతోంది.

'ధైర్యం కోసం నాన్న దగ్గరికి వెళ్లేదాన్ని..'

అత్తారింటికి వెళ్లిన రక్బర్‌ఖాన్ కూతురు షహీలా నాన్నని తలవని రోజు లేదు. 'నాకెప్పుడైనా కష్టమొస్తే తన దగ్గరికి వచ్చేయమని నాన్న ఎప్పుడూ చెప్పేవాడు. ఇప్పుడు నాన్న లేడు. నా బాధ ఎవరితో చెప్పుకోను' అని బిగ్గరగా ఏడుస్తూ చెబుతోంది. కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు అన్యాయంగా బలై పోయిన ఈ కుటుంబాలు, ఈ వెతలు ఎందరివో..

'రేటు రాబట్టుకోవాలంటే ధరలు పెరుగుతాయి'

సామాన్యుడికి భారంగా మారిన సినిమా టికెట్ ధరల పెంపుపై తాజాగా ఇండస్ట్రీ పెద్దలు పలు వ్యాఖ్యలు చేశారు. 'ఒక సినిమాకు రూ.1500 ఖర్చు పెట్టడం మామూలు విషయమే. రెండు గంటలు బయట షాపింగ్ చేస్తే రూ.1500 కంటే ఎక్కువే ఖర్చు పెడుతున్నారు. అలాంటిది మేం 3 గంటల పాటు ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తున్నాం. దానికి రూ.1500 పెట్టడం తక్కువే అనుకుంటున్నాను' అని నిర్మాత నాగవంశీ ఇటీవల కామెంట్ చేశారు. ఈ కామెంట్స్‌పై మరో నిర్మాత ఎస్‌కేఎన్ కూడా స్పందించారు. 'టికెట్ ధరల పెంపు అనేది ప్రతి సినిమాకు ఉండదని, కేవలం కొన్నింటికి మాత్రమే ఉంటుంద'ని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అతి తక్కువ ధరకు వినోదాన్ని అందించే మాధ్యమాల్లో సినిమా ఒకటని, 'ఘటికాచలం' టీజర్ విడుదల వేడుకలో పాల్గొన్న ఎస్‌కేఎన్ పైవ్యాఖ్యలు చేశారు. 'ఇడ్లీ.. బండి దగ్గర రూ.20కి దొరుకుతుంది. అదే స్టార్ హోటల్‌లో రూ.200 ఛార్జ్ చేస్తారు. ఎక్కడ తినాలనేది మన వ్యక్తిగతం. మనం కోరుకునే సౌకర్యాన్ని బట్టి, డబ్బులు చెల్లిస్తుంటాం. 'రూ.300 పెట్టి మల్టీప్లెక్స్‌లో సినిమా చూడాలి' అని అనుకునే వారు సింగిల్ స్క్రీన్‌లో చూడొచ్చు. వంశీగారు చెప్పినట్లు ఇది నిజంగా తక్కువ ధరకు లభించే వినోదమో కాదో నాకు తెలియదు. కానీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వాటిలో ఒకటి. థియేటర్‌కు వచ్చి సినిమా చూసే ప్రేక్షకుడు తగ్గిపోయాడు. తక్కువ మంది ఉన్నప్పుడు ఇచ్చే రేటు రాబట్టుకోవాలంటే ధరలు పెరుగుతాయి. ఈ విషయాన్ని నాకంటే ఇండస్ట్రీలో ఉన్న పెద్దలు బాగా చెప్పగలరు' అని ఎస్‌కేఎన్ వివరించారు.

అభిషేక్ నామా కొత్త ప్రాజెక్టు 'నాగబంధం'

అభిషేక్ నామా కథ, స్క్రీన్ ప్లే అందిస్తున్న తాజా చిత్రం 'నాగబంధం– ది సీక్రెట్ ట్రెజర్. తాజాగా ఈ చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిరంజీవి ముహూర్తం షాట్‌కి క్లాప్ కొట్టారు. అభిషేక్ పిక్చర్స్‌తో కలిసి ఎన్ఐకె స్టూడియోస్ ప్రొడక్షన్ నంబర్ 1గా కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తారక్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు. 'పెదకాపు' సినిమాలో నటించిన విరాట్ కర్ణ ఈ మూవీలో లీడ్ రోల్ పోషిస్తున్నారు. నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ఫిమేల్ రోల్స్ చేస్తున్నారు. జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, బి.ఎస్. అవినాష్ ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కెమెరా స్విచాన్ చేయగా, తొలి షాట్‌కి అజయ్ భూపతి దర్శకత్వం వహించారు. ఆసియన్ సునీల్ స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు.

సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'ఘటికాచలం'

నిఖిల్ దేవాదుల, సమ్యురెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఘటికాచలం'. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అమర్ కామేపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీ టీజర్‌ను మేకర్లు విడుదల చేశారు. ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈమూవీలో ప్రభాకర్, ఆర్వికా గుప్తా, జోగి నాయుడు, సంజయ్‌రాయ్ చుర, దుర్గాదేవి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఫేవియో సంగీతాన్ని అందిస్తున్నారు.

'కంగువ'లో ఏఐ టెక్నాలజీ

తమిళ హీరో సూర్య నటించిన తాజా చిత్రం 'కంగువ'. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఫ్రెంచ్, ఇంగ్లీష్, స్పానిష్ బాషల్లో విడుదల చేయబోతున్నారు. వాస్తవంగా ఈ సినిమా ఈనెల 10న విడుదల చేయాల్సివుంది. రజనీకాంత్ నటించిన 'వేట్టయాన్' సినిమా అదేరోజు విడుదల కావటంతో వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఎక్స్ (ట్విట్టర్)లో నెటిజన్లతో కంగువ నిర్మాత కేజీ జ్ఞానవేల్ ముచ్చడించారు. 'కంగువ' కోసం ఏఐ టెక్నాలజీ ఉపయోగించినట్లు చెప్పారు. తమిళం వరకూ సూర్య డబ్బింగ్ చెప్పగా...మిగతా భాషల్లో మాత్రం ఏఐ సహాయంతో పూర్తిచేస్తామన్నారు. తమిళ ఇండస్ట్రీలో ఇలా ఏఐ టెక్నాలజీ ఉపయోగించటం ఇదే మొదటిసారి. 'కంగువ' విషయానికొస్తే కంగ అనే ఓ యోధుడి జీవితమే స్టోరీ అని తెలుస్తోంది. ఈ సినిమాలో సూర్య దాదాపు ఆరు గెటప్స్‌లో కనిపిస్తాడని సమాచారం. బాలీవుడ్‌కు చెందిన దిశా పఠానీ హీరోయిన్. బాబీడియోల్ విలన్. జగపతిబాబు, యోగిబాబు, కోవై సరళ తదితరులు కీలకపాత్రలు చేశారు.

'దో పత్తి' ట్రైలర్ విడుదల

బాలీవుడ్ హీరోయిన్ కృతిసనన్, కాజోల్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'దో పత్తి'. కృతి డ్రీమ్ ప్రాజెక్టుగా బ్లూ బటర్‌ఫ్లై ఫిలిమ్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం నేరుగా ఓటీటీలో విడుదల కానుంది. ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను మేకర్లు విడుదల చేశారు. కృతిసనన్ పదేళ్లుగా నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ చిత్రం ద్వారా ఆమె నిర్మాణరంగంలోకి అడుగు పెట్టారు. ఈనెల 25 నుంచి 'దో పత్తి' సినిమా నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లుగా అధికారికంగా మేకర్లు ఇప్పటికే ప్రకటించారు. హిందీతోపాటుగా తెలుగులో కూడా ఈ సినిమా అందుబాటులో ఉండనుంది. మిస్టరీ థ్రిల్లర్ కథతో రానున్న ఈ చిత్రంలో కాజోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. 2015లో దిల్‌వాలే సినిమాలో కృతిసనన్, కాజోల్ ఇద్దరూ కలిసి తొలిసారి నటించారు. సుమారు తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ 'దో పత్తి' సినిమాతో వెండితెరపై కనిపించనున్నారు.

టీమిండియా మహిళల ఆశలు ఆవిరి

- పాకిస్తాన్‌పై గెలుపుతో సెమీస్‌కు న్యూజిలాండ్
- ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్

దుబాయ్: టీమిండియా మహిళల సెమీస్‌పై పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయి. ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ గ్రూప్–ఎలో సోమవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు 54పరుగుల తేడాతో పాకిస్తాన్‌ను చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 110పరుగులు చేయగా.. ఛేదనలో పాకిస్తాన్ మహిళలు 11.4ఓవర్లలో 56పరుగులకే ఆలౌటయ్యారు. న్యూజిలాండ్ జట్టులో ఓపెనర్ సూజీ బేట్స్(28), బ్రూకే(22), కెప్టెన్ సోఫీ డివైన్(19) బ్యాటింగ్‌లో రాణించారు. ఇక పాకిస్తాన్ బౌలర్లలో నష్రా సద్ధుకు మూడు, ఫాతిమా, సదియా, నిదా దార్, ఒమిమాలకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో భాగంగా పాకిస్తాన్ ఓపెనర్ మునీబా అలీ(15), కెప్టెన్ ఫాతిమా(21) మాత్రమే రెండంకెల స్కోర్ చేయగలిగారు. న్యూజిలాండ్ బౌలర్లు అమేలియా కెర్‌కు మూడు, కార్సన్‌కు రెండు, రోస్‌మేరీ, తహుహు, జొనాస్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఎడెన్ కార్సన్‌కు దక్కింది. ఈ గెలుపుతో న్యూజిలాండ్ గ్రూప్–ఎలో 6పాయింట్లతో సెమీస్‌కు చేరింది. ఇదే గ్రూప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా 8పాయింట్లతో టాప్‌తో ముగించిన సంగతి తెలిసిందే. తొలి లీగ్‌లో న్యూజిలాండ్ మహిళల చేతిలో ఓటమితో హర్మన్‌ప్రీత్ సేన ఆ తర్వాత మ్యాచుల్లో చెలరేగినా ప్రయోజనం లేకపోయింది.

ఇక గ్రూప్–బి నుంచి సెమీస్‌కు ఏఏ జట్లు చేరనున్నాయో నేటితో తేలిపోనుంది. ఈ గ్రూప్ నుంచి కూడా ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మంగళవారం దుబాయ్ వేదికగా ఇంగ్లండ్–వెస్టిండీస్ జట్ల మధ్య చివరి లీగ్ మ్యాఛ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు గెలిస్తే పై మూడు జట్లు 6పాయింట్లతో నిలవనున్నాయి. ఈ క్రమంలో మెరుగైన రన్‌రేట్ ఉన్న రెండు జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. ఇంగ్లండ్ గెలిస్తే మాత్రం దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు చేరతాయి.

భారత పర్యటనకు న్యూజిలాండ్ మహిళలు

ఐసిసి టి20 మహిళల ప్రపంచకప్ ముగిసిన తర్వాత న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఇరుజట్ల మధ్య జరిగే వన్డే సిరీస్ షెడ్యూల్‌ను బిసిసిఐ సోమవారం ప్రకటించింది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్ అక్టోబర్ 24, 27, 29న అహ్మదాబాద్ వేదికగా జరుగనుంది. మ్యాచ్‌లన్నీ మ. 1:30 గంటలకు ప్రారంభమవుతాయి. వన్డే ప్రపంచకప్‌కు ముందు భారత్‌కు ఈ సిరీస్ చాలా కీలకం కానుంది. ఐసిసి వన్డే ప్రపంచకప్‌కు న్యూజిలాండ్ ఆతిథ్యం ఇవ్వనుంది.

ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

	ఆ	గె	ఓ	డ్రా	పా	నె.ర.
గ్రూప్–ఎ						
ఆస్ట్రేలియా	4	4	0	0	8	+2.22
న్యూజిలాండ్	4	3	1	0	6	+0.87
ఇండియా	4	2	2	0	4	+0.32
పాకిస్తాన్	4	1	3	0	2	-1.04
శ్రీలంక	4	0	4	0	0	-2.17
గ్రూప్–బి						
ఇంగ్లండ్	3	3	0	0	6	+1.71
దక్షిణాఫ్రికా	4	3	1	0	6	+1.38
వెస్టిండీస్	3	2	1	0	4	+1.70
బంగ్లాదేశ్	4	1	3	0	2	-0.844
స్కాట్లాండ్	4	0	4	0	0	-3.12

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

ఆంధ్రకూ తప్పని ఓటమి

హైదరాబాద్-గుజరాత్ రంజీ మ్యాచ్ దృశ్యం

నాగ్‌పూర్: రంజీట్రోఫీ తొలి లీగ్ మ్యాచుల్లో ఆంధ్ర, హైదరాబాద్ జట్లు పరాజయాన్ని చవిచూశాడు. విదర్భ చేతిలో ఆంధ్రప్రదేశ్ జట్టు, గుజరాత్ చేతిలో హైదరాబాద్ జట్టు ఓటమిపాలయ్యాయి. నాగ్‌పూర్ వేదికగా విదర్భతో జరిగిన రంజీ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సంపాదించిన ఆంధ్ర రెండో ఇన్నింగ్స్‌లో లక్ష్యాన్ని ఛేధించలేక చతికిలపడింది. విదర్భ నిర్దేశించిన 317పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 243పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆంధ్ర జట్టు ఎలైట్ గ్రూప్–బి తొలి లీగ్‌లో ఆంధ్ర 74పరుగుల తేడాతో ఓడింది. తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 118పరుగులు చేయగా.. ఆంధ్ర జట్టు 167పరుగులు చేసింది. దీంతో ఆంధ్రకు 49పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో విదర్భ 366పరుగులు చేస్తే.. ఆంధ్ర ప్రదేశ్ ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఓటమిపాలైంది. ఆంధ్ర జట్టులో అభిషేక్ రెడ్డి(78), రషీద్(74) అర్ధసెంచరీలతో రాణించగా.. విదర్భ బౌలర్లు ఆదిత్య థాకరే, హర్ష్ దూబె నాలుగేసి వికెట్లతో సత్తా చాటారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అథర్వ థైడేకు లభించగా.. 18నుంచి ఆంధ్ర జట్టు గుజరాత్‌తో తలపడనుంది.

హైదరాబాద్ జట్టు పరాజయం

జింఖానా గ్రౌండ్ వేదికగా జరిగిన ఎలైట్ గ్రూప్–బిలో రెండుసార్లు ఛాంపియన్ హైదరాబాద్‌పై గుజరాత్ విజయం సాధించింది. గుజరాత్ బౌలర్ రింకేశ్ వాఘేలా తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు, రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. దీంతో హైదరాబాద్ జట్టు 126పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. గుజరాత్ నిర్దేశించిన 297పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబయి జట్టు 190పరుగులకే కుప్పకూలింది. గుజరాత్ బౌలర్ ప్రియజీత్‌కు మూడు వికెట్లు పడగొట్టగా.. హైదరాబాద్ జట్టులో అభిరాత్ రెడ్డి(51), హిమతేజ(29) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మన్నన్ హింగ్రాజియాకు దక్కింది. 18నుంచి హైదరాబాద్–ఉత్తరాఖండ్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది.

కెన్యా అథ్లెట్ ప్రపంచ రికార్డు



నైరోబి: మరాథాన్ పరుగులో కెన్యా అథ్లెట్ రుత్ చెప్గెగెటిక్ ప్రపంచ రికార్డు బ్రద్దలు కొట్టింది. సోమవారం జరిగిన చికాగో మారథాన్ 42.19కి.మీ. పరుగును 30ఏళ్ల రుత్ 2 గంటల 09నిమిషాల 56 సెకన్లలో గమ్యానికి చేరింది. దీంతో గతంలో ఇథియోపియాకు చెందిన టిగిస్ట్ అస్సెఫా నెలకొల్పిన 2గంటల 11 నిమిషాల 53 సెకన్లు రికార్డు బ్రద్దలైంది. చికాగో మారథాన్‌లో ఈ కెన్యా కెరటం విజేతగా నిలవడం ఇదే మొదటిసారి కాదు. వరుసగా 2021, 2022లో ఆమె చాంపియన్ అయింది. ఇక 2023 ఎడిషన్‌లో రుత్ రెండో స్థానంతో సరిపెట్టుకుంది. 'నా పేరు రుత్ చెప్గెగెటిక్. నాకు కోచ్ లేదు. నాకు నేనే కోచ్' అని చారిత్రక పరుగు అనంతరం మీడియా సమావేశంలో రుత్ సగర్వంగా తెలిపింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68